GREATER WARANGAL MUNICIPAL CORPORATION

వరంగల్ మహానగర పాలక సంస్థ

# eNewsletter

అక్టోబర్, 2016

మాస పత్రిక

# ప్రయోగాత్మకంగా (పైలెట్ ప్రాజెక్టు)గా చేపడుతున్న బయో మరుగుదొడ్ల నిర్మాణం వేగిరం చేయాలి: కమిషనర్

గ్రేటర్ వరంగల్ లోని 27, 30 డివిజన్ లలో పైలెట్ ప్రొజెక్టు చేపడుతున్న జీవావరణ వ్యక్తిగత మరుగుదొడ్ల (Bio- Toilets) నిర్మాణంను వేగిరం  చేసి ఈ నెలాఖరులోగా పూర్తి చేసి వినియోగంలోకి తీసుకురావాలని నగర కమిషనర్ శ్రీ సర్ఫరాజ్ అహ్మద్ లోక్ సత్తా ఉద్యమ సంస్థ(NGO), ASCI ప్రతినిధులు, DEE, AE లకు సూచించారు.

సెప్టెంబర్ 01, 2016న కమిషనర్ శ్రీ సర్ఫరాజ్ అహ్మద్ వరంగల్ మహా నగరపాలక సంస్థ ప్రధాన కార్యాలయంలోని తన ఛాంబర్ లో జీవావరణ వ్యక్తిగత మరుగుదొడ్ల నిర్మాణంపై సమీక్ష నిర్వహించారు. నగరంలోని 27, 30వ డివిజన్ లోని మరుగుదొడ్లు లేని, నిర్మించుకునే ఆర్థిక స్థోమత లేని పేదలకు లోక్ సత్తా ఉద్యమ సంస్థ(NGO) పేద ప్రజలు-వరంగల్ మహా నగరపాలక సంస్థ అంగీకారంతో పైసా ఖర్చులేకుండా జీవావరణ వ్యక్తిగత మరుగుదొడ్లలను నిర్మించనుండి. అనంతరం లబ్దిదారులకు మరుగుదొడ్లు నిర్మించుకున్నందుకు ప్రభుత్వం అందించే ఆర్థిక సహాయంను లోక్ సత్తా ఉద్యమ సంస్థ మినహాయించుకొనుంది. ఇప్పటికే 20 జీవావరణ వ్యక్తిగత మరుగుదొడ్ల నిర్మాణంకు అంకురార్పణ చేయగా 100 వరకు జీవావరణ వ్యక్తిగత మరుగుదొడ్లను నిర్మించేందుకు లోక్ సత్తా సంసిద్ధత వ్యక్తం చేసింది.

దీంతో జీవావరణ వ్యక్తిగత మరుగుదొడ్ల నిర్మాణంపై ప్రగతిపై కమిషనర్ సమీక్షించారు. మరుగుదొడ్లు లేని అన్ని కుటుంబాలు మరుగుదొడ్లు నిర్మించుకునేలా వారిని చైతన్యం చేయాలని కమిషనర్ లోక్ సత్తా ఉద్యమ సంస్థకు సూచించారు. స్థానిక కార్పొరేటర్ల సహాయం తీసుకోవాలన్నారు. వ్యక్తిగత మరుగుదొడ్లు మంజూరు ఉత్తర్వులు పొందిన కొత్త

లబ్దిదారులు, ఇది వరకే మంజూరు ఉత్తర్వులు పొంది నిర్మాణాలు ప్రారంభించని లబ్దిదారులు ఈ జీవావరణ వ్యక్తిగత మరుగుదొడ్లు నిర్మించుకునేందుకు అర్హులన్నారు. ఇంకా అర్హులు ముందుకు వస్తే వారికి సంతృప్త స్థాయిలో మంజూరు ఉత్తర్వులు ఇస్తామన్నారు. వీరికి వెంటనే జియో-ట్యాగింగ్ పూర్తి చేసి నిర్మన్నలు ప్రారంభించేలా చూడాలని DEE సుబ్రమణ్యం, AEE లను కమిషన్ర్ ఆదేశించారు. ఇప్పటికే మరుగుదొడ్లు మంజూరైన 27, 30వ డివిజన్ లబ్దిదారుల వివరాలను లోక్ సత్తా సమతకు అందించాలని కమిషనర్ ఐటి మేనేజర్ రమేశ్ ను ఆదేశించారు. ఈ డాటాను లోక్ సత్తా వచ్చేవారం క్షేత్రస్థాయిలో పునః పరిశీలించాలన్నారు. అర్హులందరికి జీవావరణ వ్యక్తిగత మరుగుదొడ్లను నిర్మించేందుకు తమ తోడ్పాటునందించాలని కమిషనర్ లోక్ సత్తా ప్రతినిధులను కోరారు. పైలెట్ ప్రాజెక్టుగా చేపడుతున్న ఈ కార్యక్రమంను కార్పొరేటర్లు, ప్రజల భాగస్వామ్యంతో విజయవంతం చేయాలని సంస్థ, ASCI ప్రతినిధులు, ఇంజనీరింగ్ అధికారులకు సూచించారు.

ఈ సమావేశంలో DEE సుబ్రమణ్యం, ASCI-PMU సమన్వయ కర్త రాజా మోహన్ రెడ్డి, సీనియర్ ఇంజనీరు CH.వెంకటేశ్వర్లు, AE-కార్తీక్ రెడ్డి, లోక్ సత్తా ఉద్యమ సంస్థ సలహాదారు కోదండ రామారావు, కన్వీనర్ జగన్మోహన్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# పరిశుభ్రతే ధ్యేయంగా పారిశుద్ధ్య అధికారులు సిబ్బంది చిత్తశుద్ధితో పని చేయాలి: మేయర్

- వరుసగా రెండో రోజు కొనసాగిన ఆకస్మిక తనిఖీలు
- విధుల పట్ల నిర్లక్ష్యం వహించిన ఉద్యోగులకు తాఖీదులు, ఒకరి సస్పెండ్ కు మేయర్ ఆదేశం
- నిర్లక్ష్యంపై కొరడా ఝుళిపిస్తాం
- ఆకస్మిక పర్యటనలో మేయర్

గ్రేటర్ వరానగల్ పరిశుభ్రతే ధ్యేయంగా పారిశుధ్య కార్మికులు, పర్యవేక్షకులు క్షేత్రస్థాయిలో నిధులు అంకితభావంతో నిర్వర్తించాలని మేయర్ నన్నపునేని నరేందర్ స్పష్టం చేశారు. వీధుల నిర్వహణలో ఆలసత్వంవహిస్తే ఉపేక్షించేది లేదన్నారు. నిర్లక్ష్యపై కొరడా ఝులిపిస్తామని హెచ్చరించారు.

సెప్టెంబర్ 02, 2016న తెల్లారి వేకువ జామునే ఉదయం 05.00 గంటలకు వరుసగా రెండో రోజు గ్రేటర్ వరంగల్ లో మేయర్ ఆకస్మిక పర్యటనలు చేశారు.

తొలుత మహాత్మా గాందీ మెమోరియల్ ఆసుపత్రి దగ్గరలోని ప్రభుత్వ నేత్ర వైద్యశాల సమీపంలోని వాటర్ ట్యాంక్ ను ఉదయం మేయర్ పరిశీలించారు. మేయర్ వేకుమ జామునే వాటర్ ట్యాంక్ కు వచ్చిన సమయంలో ఉండాల్సిన ఇద్దరు లైన్ మెన్ లు నాగరాజు, రవి వీధుల నిర్వహణలో లేరు. వాటర్ ట్యాంకు చుట్టూ పరిసరాలు అపరిశుభ్రంగా ఉన్నాయి. హరితహారం క్రింద వాటర్ ట్యాంకు లో అందుబాటులో ఉంచిన మొక్కల్లో కొన్ని ఇంకా అక్కడే మిగిలి ఉన్నాయి. దీన్ని గుర్తించిన మేయర్ వాటర్ ట్యాంకు పరిసరాలను పరిశుభ్రంగా

ఉండేలా సత్వర చర్యలు తీసుకోవాలని ఇంజనీరింగ్ అధికారులను ఆదేశించారు. మిగిలిన మొక్కలను KUC నర్సరీకి తరలించి పెంచాలన్నారు. తనిఖీ సమయంలో విధులకు హాజరు కానీ లైన్ మెన్ లు నాగరాజు, రవి లకు మెమోలు జారీ చేయాలని మేయర్ అధికారులను ఆదేశించారు. నగరంలోని ప్రధాన రహదారుల డివైగర్ మధ్యలో పెట్టిన అలంకరణ మొక్కలు అన్నింటిని సరిచేసి అందంగా ట్రిమింగ్ చేయాలని మేయర్ హార్టికల్చర్ ఆఫీసర్ సదానందంను ఫోన్ లో ఆదేశించారు.

అనంతరం మేయర్ నక్కలగుట్ట వాటర్ ట్యాంకును ఆకస్మిక తనికి చేశారు. తనిఖీ సమయంలో వాటర్ ట్యాంకు వద్ద ఉండాల్సిన వాచ్ మెన్ లేడు. దీంతో సదరు వాచ్ మెన్ ను వీధుల నుంచి తప్పించాలని మేయర్ ఇంజనీరింగ్ అధికారులను ఫోన్ లో ఆదేశించారు.

చివరగా మేయర్ హన్మకొండ బస్టాండ్ చౌరస్తా సమీపంలోని జంతువధశాల(కబేలా)ను ఆకస్మికంగా తనిఖీ చేశారు. కబెలా లోపల పరిశుభ్రత లేకపోవడం పట్ల మేయర్ ఆగ్రహం వ్యక్తం చేశారు. పరిశుభ్రత లేకపోవడం పట్ల మేయర్ ఆగ్రహం వ్యక్తం చేశారు. పరిశుభ్రత పాటించడంలో విఫలమైన సానిటరి ఇన్ స్పెక్టర్ సుధాకర్ కు తాఖీదు ఇవ్వాల్సిందిగా మున్సిపల్ హెల్త్ ఆఫీసర్ ను ఫోన్ లో ఆదేశించారు. కబెలాలో సరైన వెలుతురు ఉండేలా జాగ్రత్తలు తీసుకోవాలని DEE(electricity) లక్ష్మారెడ్డి ని ఆదేశించారు. కబేలా చృట్టుప్రక్కల పరిశుభ్ర వాతావరణం ఉండేలా చర్యలు తీసుకోవాలని పర్యవేక్షక సూపర్ వైజర్(SS) సురేందర్ ను ఆదేశించారు. అదే విధంగా కబేలా చుట్టూ ప్రక్కల అంధికారిక నిర్మాణాలను గుర్తించి తనకు నివేదించాలని మేయర్ సిటి ప్లానర్ ని ఫోన్ లో ఆదేశించారు. గ్రేటర్ వరంగల్ లో  కొత్త డంపింగ్ యార్డు స్థలాల గుర్తింపు, సేకరణకై గీసుకొండ, వరంగల్, ధర్మసాగర్, హాసంపర్తి తహాసిల్దార్ లతో స్వయంగా వెళ్ళి చర్చించాలని మేయర్ అసిస్టెంట్ సిటి ప్లానర్ శైలజను ఫోన్ లో ఆదేశించారు.

ఈ సందర్భంగా మేయర్ మాట్లాడుతూ నగరంలో పారిశుధ్యంను మెరుగు పరిచి, పరిశుభ్ర నగరంగా తీర్చిదిద్దెందుకు పారిశుధ్య సిబ్బందితో పాటు నగర ప్రజలు సజాకరించాలన్నారు. పారిశుధ్య సిబ్బంది క్షేత్రస్థాయిలో విధులు అంకితభావంతో నిర్వర్తించాలన్నారు. ప్రస్తుతం విధులపట్ల నిర్లక్ష్యం వహించే సిబ్బంది తిరుమార్చుకొనేలా తాఖీదులతో సరిపెడుతున్నామని అప్పటికి మారకపోతే షోకాజ్ నోటీసులు, సస్పెండ్ చేస్తామని మేయర్ హెచ్చరించారు.

# సహకార వ్యవస్థ బలోపేతానికి వరంగల్ మహా నగరపాలక సంస్థ తన వంతు సహకారం అందిస్తుంది : మేయర్

గ్రేటర్ వరంగల్ లో సహకార వ్యవస్థ బలోపేతానికి తమవంతు సహకారం అందిస్తామని నగర మేయర్ శ్రీ నన్నపునేని నరేందర్ పేర్కొన్నారు.

సెప్టెంబర్ 02, 2016న వరంగల్ SVP రోడ్ సూపర్ బజార్ కాంప్లెక్స్ ఆవరణ ముందు భాగంలో కల్పలత సూపర్ బజార్ నూతన పాలక వర్గ సభ్యులు ప్రమాణ స్వీకారోత్సరం జరిగింది.

ఈ కార్యక్రమానికి మేయర్ ముఖ్య అతిధిగా హాజరై ప్రసంగించారు. సహకార వ్యవస్థకు, కల్పలత సూపర్ బజార్ కు పూర్వవైభవం తెచ్చేందుకు వరంగల్ మహా నగరపాలక సంస్థ వెన్నుదన్నుగా నిలుస్తుందని మేయర్ అన్నారు. కల్పలత సూపర్ బజార్ ఆవరణలో కల్పలత సూపర్ బజార్ కో-ఆపరేటివ్ స్టోర్ లిమిటెడ్ పెట్రోల్ బంకు ను తెరిస్తే వరంగల్ మహా నగరపాలక సంస్థ వాహనాలకు అవసరమైన ఇంధనంను ఆ బంక్ నుంచే కొనుగోలు చేస్తామని మేయర్  ప్రకటించారు. ఆ దిశగా వారు చొరవ తీసుకుంటారని తాను ఆశిస్తున్నవని మేయర్ అన్నారు.

శాసన సభ్యులు శ్రీ దాస్యం వినయ్ భాస్కర్ మాట్లాడుతూ అన్నీ ప్రభుత్వ కార్యాలయాలతో సంప్రదించి కల్పలత సూపర్ బజార్ వ్యాపారం వృద్ధి అయ్యేలా లాభాల బాటలో పయనించేలా చేస్తామని అన్నారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ మేయర్ శ్రీ ఖాజా సిరాజుద్దీన్, కల్పలత సూపర్ బజార్ MD సుమలత తదితరులు పాల్గొన్నారు.

# మూడో రోజ వరుసగా 'గ్రేటర్'లో నగర మేయర్ వేకువ జాముస ఆకస్మిక తనిఖీలు

నగర పారిశుధ్యంను మెరుగు పరిచి స్వచ్ఛ వరంగల్ కు సాకారం చేయాలన్న గట్టి సంకల్పంతో ఉన్న మేయర్ శ్రీ నన్నపునేని నరేందర్ గ్రేటర్ వరంగల్ లో వరుసగా మూడోరోజు వేకువ జామునే ఆకస్మిక తనిఖిలను చేపట్టారు. మొదట కాజీపేట సర్కిల్ కార్యాలయంను సందర్శించారు. పారిశుద్ధ్య కార్మికుల హాజరును పరిశీలించారు. హాజరు పట్టికను పరిశీలించారు. స్వయంగా కార్మికుల హాజరును తీసుకున్నారు. 28 మంది కార్మికులకు గానూ 2 గైర్హాజరు అయ్యారు. గైర్హాజరుకు గల కారణాలను మేయర్ సానిటరి ఇన్ స్పెక్టర్ ని ప్రశ్నించారు. కాజీపేట సర్కిల్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన మరుగుదొడ్ల నుండి దుర్వాసన రావడంపై మేయర్ ఆగ్రహం వ్యక్తం చేశారు. మరుగుదొడ్ల నిర్వహకులుగా ఉన్న ఇద్దరు PH వర్కర్స్ కు తాఖీదులు ఇప్పించి వివరణ తీసుకోవాలని సానిటరీ సూపర్ వైజర్ సురేందర్ ని ఆదేశించారు.

అనంతరం REC(NIT) ప్రధాన రోడ్డు ఇరువైపుల ప్రదేశాలను మేయర్ కాలినడకన, వాహనం నుండి అరిశీలించారు. దేవి నగర్ కాలనీ ప్రవేశ మార్గం ఎదురగా శ్రీ కళింగ రెస్టారెంట్ ప్రక్కన చెత్త అస్తవ్యస్తంగా పది ఉండడం, దాని నుండి దుర్గంధం వస్తుండదంను మేయర్ గమనించారు. వెంటనే ఫోన్ లో ఆ ప్రదేశంకు రావాల్సిందిగా మేయర్ సానిటరి ఇన్ స్పెక్టర్, గుత్తేడ్దారును ఆదేశించారు. ప్రధాన రోడ్డు మార్గంలో చెత్త ఇష్టరీతిన పది ఉండడం ఏంటని సానిటరి ఇన్ స్పెక్టర్ శ్యాం, గుత్తేదారు బచ్చను మేయర్ ప్రశ్నించారు. వెంటనే ప్రధాన రోడ్డుకు ఇరువైపుల డంపర్ బీన్స్ ను తొలగించాలన్నారు. పద్దతి మార్చుకోకపోతే చర్యలు తప్పవని హెచ్చ్చించారు. ఆ వెంటనే కలెక్టరేట్ కార్యలయం ముందు జరుగుతున్నా పారిశుద్ధ్య పనులను పరిశీలించారు. కలెక్టరేట్ సమీపంలోని డంపర్ బిన్ (చెత్తకుండిని)ను

తొలగించాలని మేయర్ ఆదేశించారు. ఇష్టరీతిన చెత్తవేస్తున్న దుకాణదారులకు నోటీస్ లు జారీచేయాలని చేయర్ సూచించారు. అనంతరం మేయర్ హన్మకొండలోని చోటి మసీదు సుబేదారీ కాలనీల్లో పర్యటించారు. స్థానికురాలు లక్ష్మీతో మేయర్ మాట్లాడరు. గృహ వ్యర్థాల సేకరణ సజావుగా జరుగుతుందా లేదా అంటూ ప్రశ్నించారు. కాలనీలో గృహ వ్యర్థాలను రోడ్డు ప్రక్కన ప్రజలు ఇష్టరీతిన పడేస్తున్నారని ఆమె అన్నారు. వ్యర్థాలను తొలగించాల్సిన సిబ్బంది క్రమంతప్పకుండా ఆ పని చేయకపోవడం వల్ల దుర్వాసన వస్తుందని ఆమె మేయర్ కు తెలిపారు. స్పందించిన మేయర్ సంబంధిత సానిటరి ఇన్ స్పెక్టర్ A.యాదయ్య, జవాను S.శ్రీనివాస్ పై ఆగ్రహం వ్యక్తం చేశారు. ప్రభుత్వ వేతనాలు పొందుతూ... పారిశుద్ధ్య పనులను నిర్లక్ష్యం చేయడం ఏంటని నిలదీశారు. ఈ ఇరువురికీ తాఖీదులు ఇవ్వాల్సిందిగా మున్సిపల్ హెల్త్ ఆఫీసర్ సంధ్యను ఫోన్ లో ఆదేశించారు.

అనంతరం అమరవీరుల స్తూపం జంక్షన్ సమీపంలోని వేంకటేశ్వర కాలనీ, చోటి మజీద్ వెనుక గల SV కాలనీలో మేయర్ ఆకస్మిక తనిఖీలు చేశారు. జంక్షన్ సమీపంలో డంపర్ బిన్ లో వ్యర్థాలను ఎప్పటికప్పుడు తొలగించాలని సానిటరి ఇన్ స్పెక్టర్ యాదయ్యను, జవాను శ్రీనివాస్ ను ఆదేశించారు. వెకటేశ్వర కాలనీలో రోడ్డుకు ఇరువైపుల ఉన్న చెత్తను తొలగించాలన్నారు. అనంతరం స్థానిక ప్రజల విజ్ఞప్తి మేరకు SV కాలనీలో పర్యటించారు. సరైన డ్రైనేజి వ్యవస్థ లేక ఇబ్బందులు ఎదుర్కొంటున్నామని, వ్యర్థాలు కాలనీ రోడ్డు మార్గంలో ఇష్టరీతిన పదేసారని మేయర్ కు స్థానికులు ఫియదు చేశారు. అపరిశుభ్ర పరిస్థితులను స్వయంగా గమనించిన మేయర్ ఇక్కడ గ్యాంగ్ వర్క్ చేపట్టి అపరిశుభ్ర పరిస్థితులను రేపటికల్లా చక్కదిద్దాలని సానితరి ఇన్ స్పెక్టర్ యాదయ్య, జవాను శ్రీనివాస్ లను ఆదేశించారు. డ్రైయిన్ ను నిర్మిశామని, ప్రస్తుతమున్న డ్రైయిన్ ను పునరుద్ధారిస్తామని స్థానికులకు హామీనిచ్చారు. అదేవిధంగా SV కాలనీలో ఉన్న ఖాళి

స్థలంను స్వాధీన పరచుకొని బోర్డు పెట్టాలని జవానును మేయర్ ఆదేశించారు. రేపు మళ్లీ ఈ కలనిని పరిశీలించి చేసిన పనులను పరిశీలిస్తానని మేయర్ అన్నారు. చివరగా మేయర్ వరంగల్ నుంచి మిల్స్ కాలనీ వెళ్ళే ప్రధాన రోడ్డు మార్గంను మేయర్ పరిశీలించారు. ఈ రోడ్డు మార్గంకు ఆనుకునే పలు మొక్కల విక్రయకేంద్రాలు ఉండడంతో మేయర్ ఆగ్రహం వ్యక్తం చేశారు. వాటి నిర్వహకులతో అనుమతులపై ఆరాతీశారు.

రోడ్డును అనుకోని ఉన్న ఈ కేంద్రాల వద్ద రోడ్డు ప్రమాదాలు సంభవించే ఆస్కారం ఉందని, వెంటనే వాటిని తొలగించాలని మేయర్, ACP రవి, సానిటరి ఇన్ స్పెక్టర్ బిరుదు శ్రీనివాస్ ను ఫోన్ లో ఆదేశించారు. ఇక ముందు ఎవరైనా తిరిగి పెడితే జరిమానాతో పాటు ఇతర చర్యలు తీసుకోవాలన్నారు.

## మేయర్ పర్యటనలో ఇతర ముఖ్యాంశాలు-6

1) **4గురు ఉద్యోగులకు తాఖీదులు**

తనిఖిల సమయంలో వీధి నిర్వహణలో ఆలసత్వం ప్రదర్శించిన 4గురు ఉద్యోగులు మెమోలు జారీ చేయాల్సిందిగా మేయర్ అధికారులను ఆదేశించారు. తాఖీదులు పొందిన వారిలో A.యాదయ్య, జవాను శ్రీనివాస్ తో పాటు ఇద్దరు PH వర్కర్ లు ఉన్నారు.

2) **స్థానికులతో తేనీరు సేవించిన మేయర్**

తనిఖి సమయంలో మేయర్ కలెక్టరేట్ ముందు స్థానికులతో కలిసి తేనీరు(Tea) సేవించారు. సమస్యలను అడిగి తెలుసుకున్నారు.

3) **ఈ నెలాఖరులోగా పారిశుద్ధ్య కార్మికుల సమస్యలను పరిష్కరిస్తాం**

ఈ నెలాఖరులోగా క్షేత్రస్థాయిలో పనిచేస్తున్న పారిశుద్ధ్య కార్మికుల సమస్యలను పరిష్కరిస్తామని మేయర్ హామీ ఇచ్చారు. సెప్టెంబర్ 03, 2016న

కాజీపేట సర్కిల్ కార్యాలయంను తెల్లరు జాముున మేయర్ సందర్శించి కార్మికుల హాజరును పరిశీలించారు.

ఈ సందర్భంగా పలువురు పారిశుద్ధ్య కార్మికులు తమ సమస్యలను మేయర్ దృష్టికి తీసుక వచ్చారు. వారి సమస్యలను మేయర్ ఓపికగా విన్నారు. ఈ సందర్భంగా మేయర్ మాట్లాడుతూ పారిశుద్ధ్య కార్మికులందరికి డ్రెస్ లు, పనిముట్లు అందిస్తామన్నారు. జులై, ఆగష్టు-2016 మాసం వేతన బకాయిలను త్వరలోనే చెల్లిస్తామన్నారు. కార్మికుల భవిష్యనిధి ఖాతాలనుంచి ప్రతి సంవత్సరం రూ.8వేల చొప్పున హెల్త్ ఇన్సూరెన్స్ పేరిట మినహాయిస్తున్నా నిధులు ఏం చేస్తున్నారన్న విషయంపై సంబంధిత అధికారులను వాకబు చేస్తామన్నారు. ఈ విషయంలో కార్మికుల అభీష్టం మేరకే నడుచుకుంటామన్నారు. బయోమెట్రిక్ హాజరు వల్ల కార్మికులకు ఎదురవుతున్న ఇబ్బందుల దృష్ట్యా మరింత సులభంగా హాజరు తీసుకునేలా బయోమెట్రిక్ లో నూతన సాఫ్ట్ వేర్ ను  ఇంస్టాల్ చేస్తామన్నారు. ఇక నుంచి కార్మికుల సౌకర్యార్థం హాజరు స్లీప్ లను సానిటరి ఇన్ స్పెక్టర్ లు ప్రతి వారం కార్మికులకు అందిస్తారన్నారు. కార్మికులు తమకు అందించిన స్లీప్ లలోని హాజరును బయోమెట్రిక్ పరికరం హాజరు, హాజరు రిజిస్టర్లతో సారి పోల్చుకొని స్మేహాలను నివృత్తి చేసుకోవాలని మేయర్ కార్మికులకు సూచించారు. కార్మికులకు త్వరలో ఉచిత వైద్య, ఆరోగ్య శిభిరాలను నిర్వహించి వ్యాధి నివారణ పరీక్షలు జరిపేలా చర్యలు తీసుకుంటామన్నారు. వ్యదులకు ఉచితంగా చికిత్స అందించే ఏర్పాట్లు చేస్తామన్నారు. పంగుగలు జరిగే రోజు 3 సార్లు హాజరు తీసుకునే బదులు ఒకేసారి హాజరు తీసుకునేలా అధికారులను ఆదేశిస్తామన్నారు. కార్మికుల చెంతకే హాజరు, రిజిస్టరు, బయోమెట్రిక్ పరికరంను పంపి హాజరు నమోదు చేసే అంశంను పరిశీలిస్తామన్నారు. ట్రాక్టర్ డ్రైవరు విధులు నిర్వహించే కార్మికులకు షిఫ్ట్ లు లేదా

పక్షం మార్చి పక్షంగా రొటేషన్ మాదిరి విధులు నిర్వర్తించే అవకాశం ఇస్తామని అన్నారు. ఆ దిశగా అవసరమైన చర్యలు చేపట్టాల్సిందిగా మేయర్ సానిటరి సూపర్ వైజర్ B.సురేందర్ ను ఆదేశించారు.

## 4)10వ తేదీలోగా పారిశుద్ధ్య కార్మికుల సాధక బాధకాలపై నివేదిక అందించండి : మేయర్

గ్రేటర్ వరంగల్ నగరం కాజీపేట సర్కిల్ లోని పారిశుద్ధ్య కార్మికుల సమస్యలు, అవసరాలకై ఈ నెల 10వ తేదీ లోగా తనకు నివేదిక అందించాలని మేయర్ శ్రీ నన్నపునేని నరేందర్ సంబాధిత సర్కిల్ సానిటరి ఇన్ స్పెక్టర్ లను ఆదేశించారు.

క్షేత్రస్థాయిలో స్వయంగా పారిశుద్ధ్య కార్మికులను ఇందుకోసం కలవాలన్నారు. కార్మికుల సమస్యలు, ప్రభావవంతంగా పనిచేసేందుకు కావల్సిన పనిముట్లు ప్రస్తుతం ఉన్న కార్మికులు, ఇంకా అవసరం వున్న కార్మికుల వివరాలను అధ్యయనం చేసి తనకు సామగ్రి నివేదికను అందించాలన్నారు. ఈ నివేదిక ఆధారంగా కాజీపేట తో పాటు గ్రేటర్ వరంగల్ లోని మొత్తం పారిశుద్ధ్య కార్మికుల సమస్యలకు పరిష్కారం చూపుతామన్నారు.

## 5)గుత్తేదారులకు ప్రత్యేక హాజరు పట్టికను పెట్టాలి : మేయర్

గ్రేటర్ వరంగల్ లో పారిశుద్ధ్య పనులను పర్యవేక్షించేదుకు నియమించిన గుత్తేదార్లకు ప్రత్యేకంగా హాజరు పట్టికను పెట్టి హాజరు నమోదు చేయాలన్నారు. సక్రమంగా పర్యవేక్షణ చేయని గుత్తేదార్లను బ్లాక్ లిస్ట్ లో పెట్టాలని సానిటరి సూపర్ వైజర్ B.సురేందర్ ను ఆదేశించారు.

## 6) సర్కిల్ కార్యాలయాల పనితీరుపై మేయర్ అసంతృప్తి : మేయర్

పర్యవేక్షణ పెంచేందుకు, ఫైళ్ళ పరిష్కారంలో జాప్యన్ని, నివారించేందుకు పనులు వేగాష్గా జరిగేందుకు గ్రేటర్ లో ఏర్పాటు చేసిన సర్కిల్ కార్యాలయాల పనితీరుపై మేయర్ అసంతృప్తి వ్యక్తం చేశారు. కాజీపేట సర్కిల్ కార్యాలయంలో కార్మికుల హాజరు తనిఖీ సమయంలో పలువురు సానిటరి ఇన్ స్పెక్టర్ బయోమెట్రిక్ హాజరు నమోదులో జరుగుతున్నా సమస్యలను మేయర్ కు ఏకరువు పెట్టారు. బ్యాటరీ సమస్యల వల్ల బయోమెట్రిక్ యంత్రం సరిగా పని చేయటం లేదన్నారు. దీనికోసం వరంగల్ మహా నగరపాలక సంస్థ లోని ఐటి మేనేజర్ ను కలవాల్సి వస్తుందన్నారు. స్పందించిన మేయర్ చిన్న చిన్న సమస్యలను డిప్యూటీ కమిషనర్ కు చెప్పి పరిష్కరించుకోవాలన్నారు. కొత్త బ్యాటరీని సానిటరి ఇన్ స్పెక్టర్లు కొనుగోలు చేసి బిల్లు పెడితే తిరిగి చెల్లిస్తామన్నారు. వాహనాలకు చిన్న చిన్న రిపేర్లు సైతం డిప్యూటీ కమిషనర్ లు చూసుకోవాలన్నారు. వీరి ఆశ్రద్ధవల్లే ప్రతి దానికి వరంగల్ మహా నగరపాలక సంస్థకు రావాల్సి వస్తుందన్నారు.

# మట్టి గణపతి ప్రతిమలను పూజించాలి: నగర మేయర్ నన్నపునేని నరేందర్

నగర ప్రజలందరూ  మట్టి విగ్రహాలనే పూజించి, పర్యావరణ పరిరక్షణ లో భాగస్వాములు కావాలని నగర మేయర్ నన్నపునేని నరేందర్ పిలుపునిచ్చారు.

సెప్టెంబర్ 04, 2016న వాసవి క్లబ్ వనితా ఇంటర్నేషనల్ వరంగల్  ఆధ్వర్యంలో ఆదివారం నగరంలోని పోతన నగర్ కాలనీలోని  AVV జూనియర్ కళాశాల ముందు  మట్టి గణపతి విగ్రహాలను నగర ప్రజలకు  పంపిణీ చేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా నగర మేయర్ నన్నపునేని నరేందర్ పాల్గొన్ని మట్టి వినాయకుడిని ఎందుకు పూజించాలో ఆయన ప్రజలకు అవగాహన కల్పిచారు. ఈ సందర్బంగా  నగర మేయర్ నన్నపునేని నరేందర్ స్థానిక ప్రజల నుద్దేశించి మాట్లాడారు. తయారీదారులు ఎక్కువ మోతాదులో రసాయనాల కలర్లు వాడుతూ వినాయక  ప్రతిమలను సుందరంగా  తీర్చిదిద్దుతున్నారని అన్నారు. పర్యావరణ హితంను దృష్టిలో పెట్టుకొని ప్రజలు  ఇలాంటి ప్రతిమలను కొనుగోలు చేయవద్దన్నారు.

ఆధునాతన పద్ధతులతో కృత్రిమ రంగులు అద్ది  తయారు చేస్తున్న వినాయక విగ్రహాలు పర్యావరణాన్ని దెబ్బ తీస్తాయని మేయర్ పేర్కొన్నారు. ప్రస్తుతం విగ్రహాల తయారీలో ప్లాస్టర్ ఆఫ్ పారీస్, సిల్వర్, సింథటిక్ రంగులను ధర్మకోల్, థీన్‌పాయిల్ రసాయన పదార్థాలు ఎక్కువగా వాడుతున్నారన్నారు. వీటితో తయారు చేసిన వినాయక విగ్రహాలు నిమర్జన అనంతరం నీటిలో కరిగి మంచినీరు కలుషితం అవుతుందన్నారు. జల చరాలకు ముప్పు వాటిల్లు తుందన్నారు.  జీవ వైవిద్యం ప్రమాదంలో పడే అవకాశం ఉందన్నారు.  ఆ జలాలు మనం తాగేనీటిలో కలిసినప్పుడు రకరకాల  వ్యాధులు వచ్చే ప్రమాదం ఉందన్నారు. భవిష్యత్ తరాలకు హాని చేసిన వారం అవుతామని మేయర్ నన్నపునేని నరేందర్ స్పస్టం చేశారు.

ఈ కార్యక్రమంలో ఎంఎల్ఏ దాస్యం వినయ్ భాస్కర్,  కార్పొరేటర్ లు పాల్గొన్నారు.

# వినాయకుడికి పూజలు నిర్వహించిన మేయర్, కుటుంబ సభ్యులు

వినాయక చవితి పర్వదినంను పురస్కరించుకొని గ్రేటర్ వరంగల్ నగర మేయర్ శ్రీ నన్నపునేని నరేందర్ శివానగర్ లోని తన క్యాంపు కార్యలయం(స్వగృహం)లో సోమవారం వినాయకుడిని ప్రతిష్టించారు. సంప్రదాయ దుస్తులు ధరించి తన కుమారులు మన్ ప్రీత్ పటేల్, లోకేశ్ పటేల్ లతో కలిసి మేయర్ శ్రీ నన్నపునేని నరేందర్ ప్రత్యేక పూజలు నిర్వహించారు.

## మేయర్ క్యాంపు కార్యలయంలోని వినాయకుడికి శాసన సభ్యులు చల్లా ధర్మారెడ్డి ప్రత్యేక పూజలు:

శివనగర్ లోని మేయర్ స్వగృహంలో ప్రతిష్టించిన విఘ్నేశ్వరుడికి సెప్టెంబర్ 05, 2016న పరకాల శాసనసభ్యులు చల్లా ధర్మా రెడ్డి మేయర్ శ్రీ నన్నపునేని నరేందర్ తో కలిసి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా శ్రీ చల్లా ధర్మారెడ్డి కి మేయర్ స్వయంగా తీర్థప్రసాదాలు అందించారు.

## మట్టి వినాయకుడిని ప్రతిష్టించి నగర ప్రజలకు ఆదర్శంగా నిలిచిన మేయర్:

గ్రేటర్ వరంగల్ నగర ప్రథమ పౌరుడు మేయర్ శ్రీ నన్నపునేని నరేందర్ పర్యావరణ హితం దృష్ట్యా మట్టి వినాయకులను ప్రతిష్టించాల్సింది గా గత కొన్ని రోజులుగా నగర ప్రజలకు విజ్ఞప్తి చేస్తున్నట్లే... శివనగర్ లోని తన క్యాంపు కార్యలయం(స్వగృహం)లో మట్టి వినాయకున్ని ప్రతిష్టించి నగర ప్రజలకు ఆదర్శంగా నిలిచారు. విఘ్నాలను దూరం చేసేవాడే ఆదిదేవుడు వినాయకూడని పేర్కొన్న మేయర్, ప్లాస్టర్ ఆఫ్ పారిస్, ఇతర కృత్రిమ రంగులతో తయారు చేసిన గణనాథులవల్ల జల వనరులు కలుషితం అయ్యి పర్యావరణానికి ప్రమాదం వాటిల్లి జీవ కోటికి నష్టం వాటిల్లుతుందని మేయర్ అన్నారు. అందుకే ఈ పవిత్ర పర్వదినాన ప్రాణకోటికి మేలు జరగాలని, విఘ్నాలను దూరం చేయాలని మట్టి గణపతిని క్యాంపు కార్యాలయంలో ప్రతిష్టించానని మేయర్ నన్నపునేని నరేందర్ స్పష్టం చేశారు.

## వ్యక్తిత్వ వికాస శిఖరం ప్రజాకవి 'కాళోజీ' : 'మేయర్'

తెలుగు సాహితి రంగంలో అత్యున్నత వ్యక్తిత్వ వికాస శిఖరం ప్రజాకవి కాళోజీ నారాయణరావు అని నగర ప్రథమ పౌరుడు, మేయర్ నన్నపునేని నరేందర్ అభిప్రాయపడ్డారు. తెలంగాణ స్వరాష్ట్ర సాధనకు, భాషా, యాసాల పరిరక్షణకు తన కలాన్ని, గళాన్ని ఏక కాలంలో ఝుళిపించిన మహానుభావుడని మేయర్ కాళోజీని కీర్తించారు. 'ఉదయం కానే కాదను కోవడం నిరాశ... ఉదయించి అట్లాగే ఉండాలనుకోవడం దురాశ' అంటూ నిరాశ వాదుల్లో ఆశలు కల్పించి తెలంగాణ స్వరాష్ట్ర సాధనకై తెలంగాణ ప్రజలను జాగృతం చేశారని మేయర్ పేర్కొన్నారు. అదే సమయంలో అసామ్య సంఘంలో ఆర్జనయే దౌర్జన్యం అంటూ అవినీతి, అక్రమాలు, అన్యాయాలు, ఈ ప్రాంతేతరుల దోపిడిపై అక్షర గర్జన చేశారని గుర్తు చేశారు.

సెప్టెంబర్ 09, 2016న ప్రజాకవి, పద్మవిభూషన్ కాళోజీ నారాయణ రావు 102వ జయంతి పురాష్కరించుకొని హన్మకొండ నక్కలగుట్ట చౌరస్తాలో వరంగల్ మహా నగరపాలక సంస్థ ఆధ్వర్యంలో ఘనంగా జయంతి వేడుకలను నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మేయర్ నన్నపునేని నరేందర్, ZP చైర్మెన్ జి.పద్మ, కలెక్టర్ వాకాటి కరుణ, నగర  కమిషనర్ సర్ఫరాజ్ అహ్మద్, జాయింట్ కలెక్టర్ ప్రశాంత్ జె పాటిల్ తో కలిసి నక్కలగుట్ట జంక్షన్ లోని కాళోజీ నిలువెత్తు విగ్రహంకు పుష్పాంజలి ఘటించారు. కాళోజీ అమర్ రహే అంటూ నినదించారు. కాళోజీ ఆశయ సాధనకు ముఖ్యమంత్రి KCR నేతృత్వంలో అహర్నిశలు శ్రమించి బంగారు తెలంగాణ కల సాకారం చేస్తామని మేయర్, ZP చైర్మెన్, కమిషనర్, జేసి అధికారులు ప్రతినబునారు.

ఈ సందర్భంగా మేయర్ శ్రీ నన్నపునేని నరేందర్ మాట్లాడుతూ తెలుగు భాషకు, తెలంగాణ యాసకు కాళోజీ ఎనలేని సేవ చేశారన్నారు. అన్యాయాలపై అక్షర సమరం చేస్తూ

చుట్టూ ఉన్న సమాజాన్ని జాగృతం చేశారని అన్నారు. తెలంగాణ ఉద్యమంకు అండగా ఉంది తమ అపార అనుభవంతో తెలంగాణ సమాజానికి దశ, దిశా నిర్దేశం చేసి స్వరాష్ట్ర సాధనలో తనదైన పాత్ర పోషించారన్నారు. ప్రజాకవి కాళోజీ ఈ జిల్లాలో జన్మించడం మనందరి గర్వకారణమన్నారు. ఆయన వారసత్వాన్ని పుణికిపుచ్చుకుని క్రియారహిత సమాజాన్ని, వ్యవస్థలను చైతన్యం చేయాలని మేయర్ నన్నపునేని నరేందర్ ప్రజలకు పిలిపునిచ్చారు. ఉమ్మడి రాష్ట్రంలో కాలోజీకి సరైన గుర్తింపు, సముచిత గుర్తింపు నివ్వడంలో అప్పటి పాలకులు, ప్రభుత్వాలు నిర్లక్ష్యం చేశామన్నారు. తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన తర్వాత కేసిఆర్ నేతృత్వంలోని తమ ప్రభుత్వం వరంగల్ జిల్లా కేంద్రంలో నెలకొల్పిన ఆరోగ్య విజ్ఞాన (Health) విశ్వవిద్యాలయంకు కాళోజీ విశ్వవిద్యాలయంగా నామకరణం చేసిందని మేయర్ గుర్తు చేశారు. అదే విధంగా బాలసముద్రంలో కోట్లాది రూపాయాల వ్యయంతో కాళోజీ కళాక్షేత్రంను కళారూపాలు, భాషాయాస పరిరక్షణకు వీలుగా ప్రభుత్వం నిర్మిస్తుండన్నారు. వారి జీవిత చరిత్ర, రచనాలు పొందిన పురస్కారాలతో కూడిన మ్యూజియంను కళాక్షేత్రంలో ప్రభుత్వం ఏర్పాటు చేస్తుందన్నారు.

ZP చైర్మెన్ గద్దల పద్మ మాట్లాడుతూ అసమానతలతో కూడిన సమాజంపై అక్షరాయుధాలు ఎక్కుపెట్టిన మహానుభావుడు కాళోజీ అని కీర్తించారు. జిల్లా కలెక్టర్ వాకటి కరుణ మాట్లాడుతూ తెలంగాణ యాస, భాషకు నిలువెత్తు ప్రతి రూపం కాళోజీ అని అన్నారు. అన్యాయాలపై గళమెత్తిన సాహసికుడు కాళోజీ అని అన్నారు.

ఈ కార్యక్రమంలో వరంగల్ మహా నగరపాలక సంస్థ SE అబ్దుల్ రహిమాన్, DD I&PR జగన్, ఎ.నాగరాజా రావు, RDO వెంకట మాధవ రావు, EE లింగమూర్తి, HO సదానందం, పలువురు కార్పొరేటర్లు తదితరులు పాల్గొన్నారు.

# ప్రజా భాగస్వామ్యంతో గ్రేటర్ వరంగల్ ను విశ్వనగరంగా తీర్చిదిద్దుతం : మేయర్

ప్రజా భాగస్వామ్యంతో గ్రేటర్ వరంగల్ మహా నగరంను విశ్వనగరంగా తీర్చిదిద్దుతామని మేయర్ నన్నపునేని నరేందర్ స్పష్టం చేశారు.

సెప్టెంబర్ 09, 2016న 9, 19వ డివిజన్ లలో రూ.30 లక్షలతో చేపట్టనున్న అభివృద్ధి పనులకు మేయర్ శంఖుస్థాపన చేశారు. తొలుత 19వ డివిజన్ శివ నగర్ లో కార్పొరేటర్ నిధులు రూ.10కోట్లతో నిర్మించనున్న రెండు సిసి మురుగు నీతి కాలువ నిర్మాణ పనులకు మేయర్ శంకుస్థాపన చేశారు. అనంతరం 9వ డివిజన్ లో కార్పొరేటర్ డివిజన్ నిధులు రూ.10కోట్లతో నిర్మించనున్న సిసి రోడ్డు, డ్రైన్ పనులకు స్థానిక కార్పొరేటర్ ఎస్.శ్రీలత తో కలిసి భూమిపూజ నిర్వహించారు. ఆ వెంటనే 9వ డివిజన్ ముప్పాలగుట్ట వద్ద సాధారణ నిధులు రూ.10కోట్లతో ప్రతిపాదిత పార్క్ చుట్టూ నిర్మించనున్న ప్రహరీ గోడకు శంకుస్థాపన చేశారు.

అనంతరం మేయర్ శ్రీ నన్నపునేని నరేందర్ ప్రజలనుద్దేశించి మాట్లాడారు. గ్రేటర్ వరంగల్ నగరంలో అన్ని డివిజన్ లను సమంగా అభివృద్ధి చేసేందుకు పక్కా ప్రణాళికతో ముందుకు సాగుతున్నామన్నారు. రాజకీయాలకు అతీతంగా పజా భాగస్వామ్యంతోనే అభివృద్ధి పనులను చేపడతామని స్పష్టం చేశారు. నగర ప్రజలు కొత్త పాలక వర్గం చేపట్టే అభివృద్ధి పనులను ఆసక్తిగా గమనిస్తున్నారని వారి ఆకాంక్షలకు అనుగుణంగా నిరంతరం అభివృద్ధి కార్యక్రమాలను చేపట్టి నగరానికి కొత్తరూపును తెస్తామన్నారు. ముఖంగా ముఖ్యమంత్రి కేసిఆర్ సూచించిన అంశాలను ప్రజా అవసరాలకు అధిక ప్రాధాన్యం ఇస్తామని మేయర్ పేర్కొన్నారు. అభివృద్ధికి కొంత సమయం పడుతుందని, నగర ప్రజలు ఈ

విషయాన్ని అర్ధం చేసుకుంటారని భావిస్తున్నామన్నారు. ఈ సందర్భంగా స్థానిక ప్రజలు డివిజన్ లలో డ్రైయిన్ సమస్యలు, ఖాళీ ప్రదేశాలలోని బుష్ క్లియరింగ్, త్రాగునీటి సమస్యలు, విద్యుత్ స్థంబాల షిఫ్టింగ్ సమస్యలను మేయర్ దృష్టికి తీసుకువచ్చారు. వీటన్నింటినీ దశల వారీగా పరిష్కరిస్తామని మేయర్ వారికి హామీ ఇచ్చారు. అదే విధంగా 9వ డివిజన్ ముప్పాళగుట్ట బ్రిడ్జ్ క్రింది భాగంలో లారీలు నిలిపి ఉంచుతున్నారని దీని వల్ల అదే చోట భూగర్భంలో వేసిన త్రాగునీటి పైపులు పగిలి నీరు బయటికి ఉబికి వచ్చి బురదమయం అవుతున్నాయన్నారు. కాలనీ ప్రజలు తమకు ఇది ఇబ్బందిగా మారిందన్నారు. కావున ఈ స్థాలంలో ఫెన్సింగ్ చేపట్టి పచ్చదనంను పెంచాలన్నారు. స్పందించిన మేయర్ ఆ దిశగా చర్యలు చేపట్టాల్సిందిగా HO ను ఫోన్ లో ఆదేశించారు. ముప్పలగుట్ట కాలనీ ప్రజలు ఈ కాలనీలో కొన్ని చోట్ల రోడ్డు మార్గాలు వాహనాలు వెళ్ళలేని విధంగా దెబ్బతిన్నాయని, విద్యుత్ స్థంబాలు షిఫ్ట్ చేయాలని, బుష్ క్లియరెన్స్ కై మేయర్ కు విజ్ఞప్తి చేశారు. అన్ని సమస్యలను త్వరలోనే పరిష్కారం చూపుతామని స్థానికులకు మేయర్ హామీనిచ్చారు.

## శివనగర్ కాలనిని కలియ తిరిగిన మేయర్

తన స్వంత డివిజన్ లోని శివనగర్ కాలనిని మేయర్ శ్రీ నన్నపునేని నరేందర్ సెప్టెంబర్ 09, 2016న కలియ తిరిగారు. స్థానికులను ప్రేమగా, ఆప్యాయంగా పేరు పెట్టి మరి పలకరించారు. యోగక్షేమాలను అడిగి తెలుసుకున్నారు. సమస్యలు ఏమైనా ఉన్నాయా అంటూ వాకబు చేశారు. ప్రభుత్వ ఆసరా ఫించన్ వస్తుందా అమ్మా అంటూ వృద్ధులను ఆప్యాయంగా ప్రశ్నించారు. ఫించన్ వస్తుందంటు వారు మేయర్ కు సమాధానం ఇచ్చారు. శివనగర్ ప్రజలు, వృద్ధులు తనను స్వంత బిడ్డలా భావించాలన్నారు. తమ సమస్యలను చెప్పేందుకు ఏమాత్రం వెనుకాడవద్దన్నారు. ఉదయం లేదా సాయంత్రం సమయాల్లో

శివనగర్ లోని తన ఇంటికి వచ్చి తమ సమస్యలను తనకు నేరుగా తెలియజేయాలని విజ్ఞప్తి చేశారు. సదరు సమస్యలను తీర్చే బాధ్యత తనదన్నారు. మేయరే స్వయంగా తమ కాలనీలకు ఇంటింటికి వచ్చి మంచి చెడ్డా అడగడం పట్ల స్థానికులు సంతోషం వ్యక్తం చేశారు.

## పశ్చిమ నియోజక వర్గంలో రూ.50లక్షలతో చేపట్టనున్న పలు అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేసిన మేయర్, శాసనసభ్యులు, లోక్ సభ సభ్యులు

గ్రేటర్ వరంగల్ పరిధిలోని వరంగల్ పశ్చిమ నియోజకవర్గంలో సాధారణ నిధులు (GWMC), SDF నిధులు రూ.50లక్షలతో చేపట్టనున్న సిసి రోడ్డు, మురుగు కాలువలు, సైడ్ డ్రైయిన్ ల పనులకు సెప్టెంబర్ 10, 2016న మేయర్ నన్నపునేని నరేందర్ లోక్ సభ సభ్యులు శ్రీ పసునూరి దయాకర్, స్థానిక శాసనసభ్యులు శ్రీ దాస్యం వినయ్ భాస్కర్ లతో కలిసి శంకుస్థాపన చేశారు.

మొదట 49వ డివిజన్ వడ్డేపల్లి కాలనీలో రూ.11 లక్షలతో నిర్మించనున్న మురుగు నీటి కాలువ నిర్మాణ పనులకు మేయర్ శంకుస్థాపన చేశారు. అనంతరం 50వ డివిజన్ వడ్డేపల్లిలో SDF నిధులు రూ.14.5లక్షలతో చేపట్టనున్న సిసి రోడ్డు సైడ్ కాలువల నిర్మాణ పనులకు భూమిపూజ నిర్వహించారు. తదనంతరం వరంగల్ మహా నగరపాలక సంస్థ స్సాధారణ నిధులు రూ.9.98లక్షలతో 51వ డివిజన్ వెంకటాద్రినాగర్ కాలనీలో సిసి రోడ్డు, మురుగు కాలువల నిర్మాణాలకు మేయర్, పార్లమెంట్ సభ్యులు, శాసన సభ్యులతో కలిసి శంకుస్థాపన చేశారు.

ఈ సందర్భంగా మేయర్ మాట్లాడుతూ రాజకీయాలకు అతీతంగా ప్రజాప్రతినిధుల సహకారం నగర ప్రజల భాగస్వామ్యంతో గ్రేటర్ అభివృద్ధి కార్యక్రమాలు చేపడుతున్నామన్నారు. నగరంలో అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టేందుకు వీలుగా ప్రతి గివిజన్ కు రూ.10లక్షల చొప్పున సాధారణ నిధులను విడుదల చేశామని మేయర్ శ్రీ నన్నపునేని నరేందర్ తెలిపారు. త్వరలోనే ప్రజా ఆకాంక్షకు అనుగుణంగా నగరంలో అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టి నగరంను దేశంలోనే మేటి నగరంగా తీర్చిదిద్దుతామన్నారు.

పార్లమెంట్ సభ్యులు శ్రీ పసునూరి దయాకర్ మాట్లాడుతూ నవ తెలంగాణ రాష్ట్రంలో ఇప్పుడు ఇప్పుగు ఎక్కడ చూసిన అభివృద్ధి పనుల నిర్మాణమే కనిపిస్తుందన్నారు. శాసనసభ్యులు శ్రీ దాస్యం వినయ్ భాస్కర్ మాట్లాడుతూ నియోజకవర్గంను అన్ని విధాలుగా అభివృద్ధి చేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో కార్పొరేటర్లు, అధికారులు పాల్గొన్నారు.

## చాకలి ఐలమ్మకు సముచిత గౌరవం గుర్తింపు దక్కేలా తమ వంతు కృషి చేస్తాం : మేయర్

తెలంగాణ వీరవనిత నిజాం నిరంకుశపాలన, పెత్తందార్ల ఆధిపత్యంపై సమరశంఖం పూరించిన సాహసి చాకలి ఐలమ్మకు సముచిత గౌరవం గుర్తిపు దక్కేలా తమవంతు సహకారం అందిస్తామని నగర మేయర్ నన్నపూనేని నరేందర్ తెలిపారు.

సెప్టెంబర్ 10, 2016న చాకలి ఐలమ్మ వర్ధంతిని పురస్కరించుకుని నగరంలోని కలెక్టర్ బంగ్లా ఎదురుగా ఉన్న అమరవీరుల స్థూపం వద్ద ఏర్పాటు చేసిన చాకలి ఐలమ్మ చిత్రపటానికి నగర మేయర్ శ్రీ నన్నపునేని నరేందర్ పార్లమెంట్ సభ్యులు శ్రీ  పసునూరి దయాకర్, శాసనసభ్యులు శ్రీ దాస్యం వినయ్ భాస్కర్ తో కలిసి పూలమాలలు వేసి నివారులర్పించారు.

ఈ సందర్భంగా మేయర్ చాకలి ఐలమ్మను రాణి దుద్రమదేవి తో పోల్చారు. ఆ నాడు రాణి రుద్రమదేవి శత్రుమూకలపై అలుపెరుగని పోరాటం చేసిన విధంగానే చాకలి ఐలమ్మ నిజాం నిరంకుశ పాలనపై ధిక్కార స్వరాన్ని వినిపించి అసమాన పోరాటం  చేసిందన్నారు. భూ పోరాటంలో భూమి హక్కుల సాధనలో పెద ప్రజల పక్షాన నిలిచిందని అన్నారు. చాకలి ఐలమ్మ వంటి మహనీయుల స్పూర్తితోనే కేసిఆర్ నృత్వంలో తాము తెలంగాణ స్వరాష్ట్ర సాధనకు ఉద్యమించి తెలంగాణాను సాధించున్నామన్నారు. వెనుకబడిన కులంలో పుట్టి నిజాం నిరంకుశ పాలన, రజాకార్లు, పెత్తందార్ల అకృత్యాలపై వెన్నుచూపని పోరాటం చేసిన చాకలి ఐలమ్మ నిలువెత్తు విగ్రహంను గ్రేటర్ వరంగల్ పరిధిలోని ముఖ్య కూడలిలి ఏర్పాటు చేస్తామని అన్నారు. ఇందుకు వరంగల్ మహా నగర పాలక సంస్థ కౌన్సిల్ లో తీర్మానం

చేస్తామని మేయర్ తెలిపారు. పార్లమెంట్ శభులు శ్రీ పసునూరి దయాకర్, శాసనసభ్యులు శ్రీ దాస్యం వినయ్ భాస్కర్ చాకలి ఐలమ్మ ధీరత్వాన్ని కీర్తించారు.

# హరితహారం నిర్దేశిత లక్ష్యం నెలాఖరులోగా పూర్తి చేయాలి : మేయర్

గ్రేటర్ వరంగల్ కు రెండో విడత హరితహారం కార్యక్రమం క్రింద నిర్దేశించిన లక్ష్యంను నెలాఖరులోగా పూర్తి చేయాలని మేయర్ శ్రీ నన్నపునేని నరేందర్, కమిషనర్ శ్రీ సర్ఫరాజ్ అహ్మద్ వరంగల్ మహా నగరపాలక సంస్థ వింగ్ అధికారులను ఆదేశించారు.

సెప్టెంబర్ 10, 2016న నగరంలోని సర్క్యూట్ అతిథి గృహంలో వింగ్ అధికారులతో మేయర్, కమిషనర్ హరితహారం ప్రగతిపై చర్చించారు. గ్రేటర్ వరంగల్ మొదట నిర్దేశించిన 5 లక్షల మొక్కలను చాలా రోజుల క్రిందట అధిగమించామని మేయర్ అన్నారు. లక్ష్య సాధన పూర్తి చేయడంతో ప్రభుత్వం గ్రేటర్ వరంగల్ కు రివైజ్డ్ టార్గెట్ గా తిరిగి 12.53.320 మొక్కలు నాతే  లక్ష్యంను నిర్దేశించిందన్నారు. ఇప్పటి వరకు లక్ష్య సాధనలో భాగంగా సుమారు 10 లక్షల మొక్కలను నగర వ్యాప్తంగా నాటమన్నారు. మిగతా మొక్కలను సాధ్యమైన త్వరగా నాటాలన్నారు. 'గ్రేటర్'లో నాటేందుకు వీలుగా కుడా 1 లక్ష మొక్కలు, 1 లక్ష ట్రీ గార్డ్ లను అందించేందుకు సంసిద్ధంగా ఉందన్నారు. మిగతా మొక్కలను సామాజిక వనవిభాగం నుంచి సమకూర్చుకొని నగరంలోని ఖాళీ ప్రదేశాల్లో నాటాలన్నారు. మొక్కల సర్వైవల్ రేటును పెంచేందుకు వాటికి నీరు, ట్రీ గార్డ్ లను ఏర్పాటు చేయాలన్నారు. ప్రస్తుతం వరంగల్ మహా నగరపాలక సంస్థ వద్ద ఉన్న 54 వేల పూలు, పండ్ల మొక్కలను 42 విలీన గ్రామాల్లోని అవసరమైన కుటుంబాలకు పంపిణీ చేసి వారి గృహ ఆవరణలో వాటిని నాతేలా చూడాలని మేయర్ సూచించారు. కమిషనర్ సర్ఫరాజ్ అహ్మద్ మాట్లాడుతూ ఇప్పటికే గుంతలు తీసిన ప్రదేశాల్లో వెంటనే మొక్కలను నాటాలన్నారు. లక్ష్య సాధనను పూర్తి చేసేందుకు ఫిట్టింగ్ యంత్రాలు, ట్రాక్టర్స్ ను కార్మికులను సమకూర్చుకోవాలని DC ఇంద్రసేనారెడ్డి, HO సదానందం, EE బాలముని కి సూచించారు.

ఈ సంపేశంలో TO శాంతి కుమార్, అగ్ని మాపక అధికారి మురళి మనోహర రెడ్డి

తదితరులు పాల్గొన్నారు.

# ప్రజా సమస్యల పరిష్కారంలో జాప్యం వద్దు

- ప్రజా ఫిర్యాదుల పరిష్కారానికి ప్రాధాన్యం ఇవ్వండి
- వేతనాల చెల్లింపులు సక్రమంగా చేయండి
- అపరిష్కరిత ఆడిట్ పెరాలపై ప్రత్యేక దృష్టి సారించండి
- వాహనాల పార్కింగ్, క్యాంటిన్ లకు టెండర్ నోటిఫికేషన్ తక్షణమే విడుదల చేయండి
- గ్రీవెన్స్ డే లో కమిషనర్ సర్ఫరాజ్ అహ్మద్

నగర ప్రజా సమస్యల పరిష్కారానికి ప్రజా విజ్ఞప్తుల స్వీకరణ దినాను చక్కని వేదికగా భావించాలని కమిషనర్ సర్ఫరాజ్ అహ్మద్ వింగ్ అధికారులకు సూచించారు. గ్రీవెన్స్ డే లో సమస్యల పరిష్కారం కోరుతూ వచ్చే అర్జీలపై ప్రత్యేక దృష్టి సారించి, అర్హమైన అన్నీ సమస్యలను సాధ్యమైనంత త్వరగా పరిష్కరోంచాలని కమిషనర్ అధికారులను ఆదేశించారు.

సెప్టెంబర్ 12, 2016న గ్రీవెన్స్ డే ను పురస్కరించుకొని వరంగల్ మహా నగరపాలక సంస్థ ప్రధాన కార్యక్రమంలోని తన ఛాంబర్ లో నగర ప్రజల నుంచి ఫిర్యాధులు, వినతులు స్వీకరించారు. అనంతరం ఆయన అధికారులతో సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విభాగాల వారీగా అడిట్ పెండింగ్ పెరాలపై ప్రత్యేక దృష్టి సారించి క్లియర్ అయ్యేలా సత్వర చర్యలు తీసుకోవాలన్నారు. వరంగల్ మహా నగరపాలక సంస్థ ప్రధాన కార్యాలయంలో వాహనాల స్టాండ్, క్యాంటిన్ ల నిర్వహణకు తక్షణమే టెండర్ నోటిఫికేషన్ ఇవ్వాలని పన్నుల అధికారి శాంతి కుమార్ ను ఆదేశించారు. వరంగల్ మహా

నగరపాలక సంస్థ లో ఔట్ సోర్సింగ్, కాంట్రాక్ట్ ప్రాతిపాధికన పనిచేస్తున్న ఉద్యోగులకు అగస్టు నెల వేతనాలు వారి బ్యాంకు ఖాతాలను జమయ్యాయ? అని కమిషనర్ వింగ్ అధికారులను ప్రశ్నించారు. అందరికీ ఆగస్టు మాసం వేతనాలు ఉద్యోగులందరికి అందాయని వింగ్ అధికారులు సమాధానమిచ్చారు. ఇక నుంచి ఉద్యోగుల వేతనాల చెల్లింపుల్లో జాప్యం ఉండొద్దని వింగ్ అధికారులకు సూచించారు. వర్షాకాలం ఆరంభంలో వార్ వరంగల్ పేరుతో నిర్వహించిన పారిశుద్ధ్య ప్రత్యేక డ్రైవ్ లో అద్దె ప్రాతిపాదికన తీసుకున్న వాహనాలకు సంబంధించిన పెండింగ్ బకాయిలను వెంటనే చెల్లించాలని EE బాలముని ని కమిషనర్ ఆదేశించారు. వైకుంఠధమాల్లోకమ్యూనిక టాయిలెట్ల నిర్మాణం కోసం ప్రతిపాదనలు సిద్ధం చేయాలని కమిషనర్ EE లింగమూర్తికి సూచించారు. పారిశుద్ధ్య కార్మికుల ఆధర్ కార్డు, పాన్ కార్డు లను నూరుశతమ్ సేకరించాలన్నారు. సేకరణ పూర్తయిన తరువాత లొకేషన్ జః చేసి శిఫ్టింగ్ విధానం, సెలను దినాలను కార్మికులకు ఫిక్స్ చేయాలన్నారు.

గ్రీవెన్స్ డే లో AC శ్రీ షాహీద్ మసూద్, DC-1, 2, వై.సురేందర్ రావు, ఇంద్రసేనారెడ్డి, SE అబ్దుల్ రహిమాన్, CP రాజేంద్ర ప్రసాద్ నాయక్, అగ్నిమాపక అధికారి మురళి మనోహర రెడ్డి, DEE(E) లక్ష్మారెడ్డి, ACP శైలజ, HO సదానందం తదితరులు పాల్గొన్నారు.

## గణేశ్ నిమజ్జన ఏర్పాట్లను సమీక్షించిన కమిషనర్

గ్రీవెన్స్ డే ప్రారంభంకు ముందు కమిషనర్ సర్ఫరాజ్ అహ్మద్ వింగ్ అధికారులతో వినాయక నిమజ్జన ఏర్పాట్లపై సమీక్షించారు. గ్రేటర్ వరంగల్ పరిధిలో గుర్తించిన (9) నిమజ్జన ప్రదేశాల్లో నిమజ్జనం సజావుగా జరిగేందుకు వీలుగా చేయాల్సిన ఏర్పాట్లను పర్యవేక్షించేందుకు 9 మంది లొకేషన్ ఇంచార్జ్ లను నియమించామన్నారు. ఈ అధికారులు నిమజ్జన ఏర్పాట్ల పనుల ప్రగతిని క్షేత్రస్థాయిలో పర్యటించి ఎప్పటికప్పుడు పర్యవేక్షించాలన్నారు. నిమజ్జనం సందర్భంగా భక్తులకు, తిలకించేందుకు వచ్చిన నగర

ప్రజలకు ఏలాంటి ఇబ్బందులు తలెత్తకుండా అవసరమైన అన్నీ ఏర్పాట్లు చేయాలని కమిషనర్ అధికారులకు సూచించారు.

# పకడ్బందీగా నిమజ్జన ఏర్పాట్లు : కమిషనర్ సర్ఫరాజ్ అహ్మద్

గ్రేటర్ వరంగల్ పరిధిలో ఈ నెల 14వ తేదీన జరిగే వినాయక ప్రతిమల నిమజ్జన పర్వదిన ఏర్పాట్లను పకడ్బందీగా చేపడుతున్నామని నగర కమిషనర్ సర్ఫరాజ్ అహ్మద్ తెలిపారు.

సెప్టెంబర్ 12, 2016న కమిషనర్ సర్ఫరాజ్ అహ్మద్ నగర పోలీసు కమిషనర్ సుధీర్ బాబుతో కలిసి శ్రేయటర్ వరంగల్ గుర్తించిన 10 నిమజ్జన ప్రదేశాలు(చెరువులు) సందర్శించి ఏర్పాట్లను పర్యవేక్షించారు. (మొదట బంధం చెరువుతో సందర్శన ప్రారంభించారు)

ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గత సంవత్సరం గ్రేయాత్ర వరంగల్ పరిధిలోని అధికారికంగా గుర్తించిన 9 ప్రదేశాలు (చెరువుల)లో నిమజ్జన ఏర్పాట్లను తాము చేశామన్నారు. ప్రస్తుతం 10 ప్రదేశాలు బంధం ట్యాంకు, పద్మాక్షి ఆలయం, సిద్దేశ్వర గుండం, రంగా సముద్రం, హాసంపర్తి చెరువు, బెస్తమ్ చెరువు, గుండు చెరువు, కట్ట మల్లన్న చెరువు, చిన్న వడ్డేపల్లి, కోట చెరువులలో నిమజ్జన ఏర్పాట్లను చేస్తున్నామన్నారు. అన్నీ ప్రదేశాల్లో ఆవశ్యకత దృష్ట్యా క్రేన్ లు ఐరోయాతు చేస్తున్నామన్నారు. అప్రోచ్ రోడ్డులు ఏర్పాటు చేశామన్నారు. పటిష్ట బ్యారీకేడింగ్ చేస్తున్నామన్నారు. వర్షాలు కురిసే అవకాశం ఉన్న దృష్ట్యా రోడ్డు మార్గాలు క్రుంగి పోకుండా బుల్డోజర్ లతో లెవెల్ చేస్తున్నామన్నారు. ట్రాఫిక్ మేనేజ్ మెంట్ కు అత్యధిక ప్రాధాన్యం ఇస్తున్నామన్నారు. విద్యుద్దీకరణ, త్రాగునీటి సరఫరా, పారిశుద్ధ్యం, గజ ఈతగాళ్ల ఏర్పాటు, బోతుల ఏర్పాటు, తదితర అన్నీ ఏర్పాట్లను అన్నీ ప్రభుత్వ శాఖల సమన్వయంతో చేపడుతున్నామని సమిషనర్ స్పష్టం చేశారు.

CP సుధీర్ బాబు మాట్లాడుతూ నిమజ్జన వేడుకలకు ఏలాంటి అవాంఛనీయ ఘటనలు జరగకుండా పటిష్ట బందోబస్తు ఏర్పాట్లు చేస్తున్నామన్నారు. అసాంఘిక శక్తుల

కసలికలను నిఘానేత్రలతో పసిగట్టేందుకు వరంగల్ మహా నగరపాలక సంస్థ సహకారంతో ముందుకెళుతున్నామన్నారు.

ఈ కార్యక్రమంలో SE అబ్దుల్ రహిమాన్, DC-1,2 లు సురేందర్ రావు, ఇంద్రసేనారెడ్డి, CP రాజేంద్ర ప్రసాద్ నాయక్, HO సదానందం తదితరులు ఉన్నారు.

# కొనసాగుతున్న వానరముల వేట

- 450కోతులు ఇప్పటి వరకు పట్టివేత

గ్రేటర్ వరంగల్ లో పలు కాలనీల్లో కోతుల బెడద ఎక్కువ అవ్వడంతో వాటివల్ల నగర ప్రజలకు కలుగుతున్న ఇబ్బందులను దూరం చేసేందుకు నగరపాలక ప్రజలకు కలుగుతున్న ఇబ్బందులను దిగారు. కోతులను పట్టుకునే బాధ్యతను నెల్లూరు జిల్లా కావళికి చెందిన గుత్తేదారు నాగేశ్వరరావుకు అప్పగించారు. గడిచిన 10 రోజుల నుంచి నాగేశ్వర రావు ఆద్వర్యంలోని 12 మందితో కూడిన బృందం 4 బోనులతో నగరంలో కోతుల వేట కొనసాగిస్తుంది. ఇప్పటి వరకు 48వ డివిజన్ లో 197 కోతులు, 31 డివిజన్ లో 179, 18వ డివిజన్ లో 80 కోతులు మొత్తం 450 కోతులను పట్టారు. 13న(మంగళవారం) నగరంలోని వరంగల్ రైల్వే స్టేషన్, సత్యనారాయణ స్వామి, రాధిక థియేటర్, 19వ డివిజన్ లో కోతుల వేట కొనసాగనుంది. ఇలా పట్టుకున్న కోతులను ఏటూరునగరం అటవీ ప్రాంతంలో వదులుతున్నారు. పట్టుకున్న కోతులు తిరిగి నగరంలోకి చేరుతున్నాయో లేదో తెలుసుకొనేందుకు వాటికి రంగును సైతం వేస్తున్నారు. ఇలా వేసిన రంగు 2 నెలల పాటు ఉంటుందని గుత్తేదారు నాగేశ్వర రావు తెలిపారు. గ్రేటర్ వరంగల్ లో కోతుల బెడద ఉన్నదని ఫిర్యాదులు నగర ప్రజల నుంచి రావడంతోనే... గ్రేటర్ వరంగల్ మేయర్ ఆదేశంతో అధికారులు కోతుల వేట కొనసాగిస్తుండడంపై నగర ప్రజలు హర్షం వ్యక్తం చేస్తున్నారు.

# స్కోచ్ అవార్డును తిలకిస్తున్న కమిషనర్ సర్ఫరాజ్ అహ్మద్

వరంగల్ మహా నగరపాలక సంస్థలో దస్త్రాలు వేగంగా పరిష్కరించేందుకు 'ఈ-ఆఫీస్'కు శ్రీకారం చుట్టి గత సంవత్సర కాలంగా విజయవంతంగా అమలు చేస్తున్నందుకు స్కోచ్ గ్రూప్ ఇటీవలే నగర పాలక సంస్థకు హైదరాబాదులో 'స్కోచ్ ఆర్డర్ ఆఫ్ మెరిట్-2016'ను బహుకరించిన విషయం విదితమే. దైనందిన కార్యలయం కార్యకలాపాలతో బిజీగా ఉండటం వల్ల కమిషనర్ ఈ అవార్డు కార్యక్రమంకు హాజరు కాలేదు. బదులుగా అదనపు కమిషనర్ షాహిద్ మసూద్ అవార్డును స్వీకరించారు.

గ్రీవెన్స్ డే లో స్కోచ్ అవార్డును అదనపు కమిషనర్ స్వయంగా తీసుకువచ్చి కమిషనర్ సర్ఫరాజ్ అహ్మద్ కు అందించారు. స్కోచ్ అవార్డును ఆసక్తిగా పరిశీలించిన కమిషనర్ ఈ అవార్డు అందరి  సహకారం వల్లే వరానగల్ మహా నగరపాలక సంస్థకు వచ్చిందన్నారు.

## కోలాహలం మధ్య గణేశ్ నిమజ్జన కార్యక్రమం

- రూ.1.1 కోట్లతో వరంగల్ మహా నగరపాలక సంస్థ భారీ ఏర్పాట్లు
- ఏర్పాట్ల పట్ల భక్తులు, నగర ప్రజల హర్షం
- చిన్న వడ్డేపల్లి గణనాధుడికి ప్రత్యేక పూజలు నిర్వహోంచి నిమజ్జన కార్యక్రమం లాంఛనంగా ప్రారంభించిన మేయర్, కమిషనర్
- భక్తుల మనోభావాలకు అనుగుణంగా ఏర్పాట్లు
- నిమజ్జనం ప్రశాంతంగా ముగిసేందుకు భక్తులు, ప్రజలు సహకరించాలి.
- నిమజ్జన కార్యక్రమం ప్రారంభం సందర్భంగా మేయర్

గ్రేటర్ వరంగల్ నగరంలో సెప్టెంబర్ 14, 2016న గణనాధుల నిమజ్జన కార్యక్రమం గతంలో ఎన్నడూ లేని విధంగా కోలాహలం మధ్య ప్రశాంతంగా మిగిసింది, గ్రేటర్ వరంగల్ పరిధిలో నిమజ్జనం కార్యక్రమం హాతొలో ఎన్నడూ లేని విధంగా అంగరంగవైభవంగా నిర్వహించాలని భావించిన మేయర్ శ్రీ నన్నపునేని నరేందర్, కమిషనర్ శ్రీ సర్ఫరాజ్ అహ్మద్, పాలకవర్గం, ఆ దిశగా గ్రేటర్ వభాగాల అధికారులు, ఇతర లైనింగ్ ప్రభుత్వశాఖల అధికారులను సమాయత్తం చశారు. వేడుకలను విజయవంతం చేసేందుకు గత వారం రోజుల నుంచి పాలకవర్గం, అధికారులు క్షేత్రస్థాయిలో శ్రమిస్తున్నారు. రూ. కోటి 10 లక్షల రూపాయలతో గతంలో ఎన్నడు లేని విధంగా గుర్తించిన 10 ప్రదేశాలు(చెరువులలో) బారి స్థాయిలో నిమజ్జన ఏర్పాట్లు చేశారు. నగరంలోని బంధం చెరువు, పద్మాక్షి టెంపుల్, సిద్దేశ్వరగుండం, రంగా సముద్రం, బెస్తమ్ చెరువు, గుండం చెరువు, కట్టమల్లన్న చెరువు,

కోట చెరువు లలో ఏర్పాటు చేశారు. అదే విధంగా వీటికి తోడుగా కొత్తగా హాసన్ పర్తి చెరువులో ఏర్పాట్లు చేశారు. క్షేత్రస్థాయిలో జరుగుతున్న ఏర్పాట్లపై మేయర్, కమిషనర్ ఆరాతీశారు. పలుమార్లు మేయర్, కమిషనర్ క్షేత్రస్థాయిలో పర్యటించి పనుల ప్రగతిని పరిశీలించారు. అధికారులకు దిశానిర్దేశం చేశారు. నిమజ్జన ప్రదేశాల మధ్య 2 నుంచి 4 వరకు క్రేన్లు, బారికేడ్లు, ప్రాథమిక వైద్య శిబిరాలు, గజ ఈతగాళ్ళు, విద్యుత్ వెలుగు, నిఘా కామెరాలను ఏర్పాటు చేశారు. వినాయక ప్రతిమాలను కొంతదూరం చెరువులో తీసుకెళ్లి నిమజ్జనం చేసేలా తెప్పలను ఏర్పాటు చేశారు. అప్రోచ్ రోడ్ల ఏర్పాటుతో పాటు ప్రధాన రోడ్లకు మరమత్తులు చేపట్టారు. ఈ అన్నీ పనుల కోసం సుమారు ఒక కోటి 10 లక్షల రూపాయలను బల్దియా వెచ్చించింది. ఏలాంటి అవాంఛనీయ ఘటనలు జరగకుండా ఉండేందుకు ప్రత్యేకంగా ముఖ్య కూడళ్ళు, నిమజ్జన ప్రదేశాలలో నగరపాలక సంస్థ నిఘా కెమెరాలను ఏర్పాటు చేసి పరిస్థితులను ఎప్పటికప్పుడు పోలీసుల సహకారంతో వరంగల్ మహా నగరపాలక సంస్థ అధికారులను గమనించారు. ట్రాఫిక్ ఇబ్బందులను సైతం గుర్తించి వెనువెంటనే చక్కదిద్దారు. దీంతో గ్రేటర్ లో గణనాధుల నిమజ్జనం ప్రశాంతంగా జరిగింది. బల్దియా చేసిన ఏర్పాట్ల పట్ల నగర ప్రజానీకం, హక్తులు హర్షం వ్యక్తం చేశారు.

## గణేశ్ నిమజ్జనం కార్యక్రమంను ప్రారంభించిన మేయర్, కమిషనర్

సెప్టెంబర్ 14, 2016న సాయంత్రం చిన్న వడ్డేపల్లి చెరువు వద్ద గణనాధునికీ ప్రత్యేక పూజలు మేయర్ నన్నపునేని నరేందర్, కమిషనర్ సర్ఫరాజ్ అహ్మద్ నిర్వహించారు. భారీ క్రేన్ లో గణేశ్ ల ప్రతిమలను చెరువుల చెంతకు చెంతకు తీసుకెళ్లిన మేయర్, కమిషనర్ స్వయంగా నిమజ్జనం కార్యక్రమం నిర్వహించి లాంఛనంగా నిమజ్జన ఉత్సవాలను ప్రారంభించారు.

ఈ సందర్భంగా మేయర్ శ్రీ నన్నపునేని నరేందర్ మాట్లాడుతూ గ్రేటర్ వరంగల్ నగర ప్రజలు, భక్తుల మనోభావాలను దృష్టిలో పెట్టుకొని గణేశ్ నిమజ్జనంకు గతంలో ఎన్నడు లేని విధంగా భారీ ఏర్పాట్లు చేశామని అన్నారు. గ్రేటర్ వరంగల్ పాలక మండలికి ఇది తొలి గణేశ్ నిమజ్జన కార్యక్రమం కావడంతో ఏర్పాట్లను ప్రతిష్టాత్మకంగా తీసుకొని ఏర్పాట్లపై ప్రత్యేక దృష్టి సారించామన్నారు. గతంలో 9 ప్రదేశాల్లోనే నిమజ్జన ఏర్పాట్లు అధికారికంగా చేయగా ఈ సారి భక్తుల సౌకర్యార్థం తొమ్మిదింటికి తోడు కొత్తగా హసన్ పర్తిలో నిమజ్జన ఏర్పాట్లు చేశామన్నారు. 10 నిమజ్జన ప్రదేశాల్లో డిమాండ్ మేరకు క్రేన్లు, తెప్పలు, విద్యుత్ కాంతులు, నిఘా కెమెరాలు, బారికేడ్లు, వైద్య శిబిరాలు, గజ ఈతగాళ్ళు, బందోబస్తు సిబ్బందిని ఏర్పాలు చేశామన్నారు. నిమజ్జన సమయంలో తమ బాధ్యతగా కొన్ని జాగ్రత్తలు తీసుకొని నిమజ్జనం సజావుగా జరిగేలా సహకారం అందించాలన్నారు. గ్రేటర్ వరంగల్ నగరాభివృద్ధికి గణపయ్య ఆశీస్సులతో పాటు నగర ప్రజల సహకారం ఉంటుందని తాను ఆశీస్సున్నానన్నారు.

కమిషనర్ శ్రీ సర్ఫరాజ్ అహ్మద్ మాట్లాడుతూ నిమజ్జనం ప్రశాంతంగా జరిగేందుకు అవసరమైన అన్నీ ఏర్పాట్లను బల్దియా చేసిందన్నారు. మేయర్ తో పాటు తాను స్వయంగా నిమజ్జన ప్రదేశాలను సందర్శించి ఏర్పాట్లను పరిశీలించానన్నారు. నిమజ్జనం పూర్తయ్యేంత వరకు అధికారులను అప్రమత్తంగా ఉండాల్సిందిగా ఆదేశించామన్నారు.

అనంతరం మేయర్, కమిషనర్ చిన్న వడ్డేపల్లి చెరువు వద్ద ఏర్పాటు చేసిన నిఘా కేంద్రంను పరిశీలించారు. దృశ్యాలను పరిశీలించారు.

ఈ కార్యక్రమంలో పలువురు కార్పొరేటర్లు, SE అబ్దుల్ రహమాన్, DC-1 సురేందర్ రావు, DEE(E) లక్ష్మారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# మేయర్ అధ్యక్షతన స్టాండింగ్ కమిటీ తొలి సమావేశం

- హాజరైన డిప్యూటీ మేయర్, కమిషనర్, సభ్యులు
- పలు అంశాలపై చర్చ
- తిరిగి సెప్టెంబర్ 22, 2016న సమావేశం అవ్వాలని నిర్ణయం

మహా నగర పాలక సంస్థ స్టైండింగ్ కమిటీ తొలి సమావేశం సాయంత్రం వరంగల్ మహా నగరపాలక సంస్థ ప్రధాన కార్యాలయంలోని మేయర్ ఛంబర్ లో మేయర్ శ్రీ నన్నపునేని నరేందర్ అధ్యక్షతన జరిగింది. డిప్యూటీ మేయర్ ఖాజా సిరాజుద్దీన్, నగర కమిషన్ర్ సర్ఫరాజ్ అహ్మద్, సభ్యులు బైరబోయిన దామోదర్, వద్దిరాజు గణేశ్, కావటి కవిత, లింగం మౌనిక, నాగమళ్ళ ఝాన్సి లక్ష్మి, మిర్యాలకర్ దేవేందర్, కార్యదర్శి నాగరాజా రావు, అదనపు కమిషనర్ షాహిద్ మసూద్, డిప్యూటీ కమిషనర్-1 వై.సురేందర్ రావు, CP రాజేంద్ర ప్రసాద్ నాయక్, TO శాంతి కుమార్, ఇంచార్జ్ MHO సంధ్య, ఫైర్ ఆఫీసర్ మురళి మనోహర రెడ్డి, HO సదానందం తదితరులు పాల్గొన్నారు.

బతుకమ్మ, దసరా పర్వదినా ఏర్పాట్లు, కోతుల బెడద, ఆసరా పెన్షన్ ల చెల్లింపు , ఇంజనీరింగ్ నిర్మాణ పనులు, పారిశుద్ధ్యం తదితర అంశాలపై స్టాండింగ్ కమిటీ చర్చించింది. వార్ వరంగల్ పేరుతో నిర్వహించిన సానిటేషన్ స్పెషల్ డ్రైవ్ లో డివిజన్ ల వారీగా చేపట్టేందుకు గుర్తించిన పనులను కార్పొరేటర్లకు అందించాలని మేయర్ అధికారులను ఆదేశించారు. ఈ నెల 22న(గురువారం) ఉదయం 10.00 గంటలకు వరంగల్ మహా నగరపాలక సంస్థ ప్రధాన కార్యాలయంలో తిరిగి సమ్మవేశం అవ్వాలని స్టాండింగ్ కమిటీ నిర్ణయించింది. ఈ సందర్భంగా మేయర్ శ్రీ నన్నపునేని నరేందర్ మాట్లాడుతూ గ్రేటర్ వరంగల్ ను విశ్వనగరంగా తీర్చిదిద్దేందుకు ప్రత్యేక కార్యాచరణ సిద్ధం చేస్తున్నామని

తెలిపారు. స్టాండింగ్ కమిటీ సభ్యులు కార్యాచరణ అమలుకు తమ వంతు సహకారం అందించాలని కోరారు. క్షేత్రస్థాయి అభివృద్ధి పనులు సకాలంలో నాణ్యతతో జరిగేలా చూడాల్సిన బాధ్యత తనపై ఎంత ఉందో స్టాండింండ్ కమిటీ సభ్యులకు, కార్పొరేటర్లకు అంతే ఉందన్నారు. అధికారులు చిత్తశుద్ధి, అంకిత భావంతో విధులు నిర్వర్తించి నగరపాలక సంస్థకు మంచి పేరు తీసుకురావాలని మేయర్ అన్నారు. అప్పుడే 'గ్రేటర్' ఆదర్శనగరంగా ఏర్పడుతుందన్నారు.

# 'గ్రేటర్'లో ప్రశాంతంగా ముగిసిన గణేశ్ నిమజ్జన కార్యక్రమం

- **సహకరించిన భక్తులు, నగర ప్రజలకు ధన్యవాదాలు : మేయర్, కమిషనర్**
- **నిమజ్జన బాధ్యతలు నిర్వర్తించిన అధికారులకు, ఉద్యోగులకు అభినందనలు**

గ్రేటర్ వరంగల్ లో నిమజ్జన కార్యక్రమం ఆద్యాంతమ్ ఆధ్యాత్మికత ఉట్టిపడేలా నగర ప్రజలు, భక్తులు కోలాహలం మధ్య ప్రశాంతంగా ముగిసిందని నగర మేయర్, నన్నపునేని నరేందర్ సెప్టెంబర్ 15, 2016న ఒక ప్రకటనలో తెలిపారు.

గ్రేటర్ వరంగల్ నగరపాలక సంస్థ పాలక వర్గం తొలి వినాయక చవితి కావడంతో నిమజ్జన కార్యక్రమంను ప్రతిష్టాత్మకంగా తీసుక్కొని భక్తులకు, నగర ప్రజలకు ఏలాంటి ఇబ్బంది కలగ కుండ రూ.1.1 కోట్లతో వరంగల్ మహా నగర పాలక సంస్థ ఆధ్వర్యంలో గతంలో ఎన్నడూలేని విధంగా భారీ ఏర్పాట్లు చేశామన్నారు. దీంతో నిమజ్జనం ఎక్కడ ఎలాంటి అవాంఛనీయ ఘటనలకు తావులేకుండా ప్రశాంతంగా జరిగిందన్నారు. నగర ప్రజలు, భక్తులు, ఉత్సవ సమితి సభ్యులు, NGOలు వేడుకలు జయప్రదం అయ్యేందుకు పూర్తి సహకారం అందించాయని మేయర్ తెలిపారు. భారీ వర్షం కురుస్తున్న లెక్క చేయక వరంగల్ మహా నగరపాలక సంస్థ అధికారులు, ఇతర లైనింగ్ ప్రభుత్వ శాఖల అధికారులు సెప్టెంబర్ 15, 2016న ఉదయం 10 గంటలకు 10 నిమజ్జన ప్రదేశాల్లో ఆహారాత్రులు శ్రమించారని మేయర్, కమిషన్ ప్రకటనలో తెలిపారు. వేడుకలు జయప్రదం అయ్యేందుకు సహకరించిన నగర ప్రజలు, భక్తులకు ఇరువురు ధన్యవాదాలు తెలిపారు. విధులు నిర్వర్తించిన అధికారులను మేయర్, కమిషనర్ అభినందించారు.

## మడికొండ డంపింగ్ యార్డు ఆకస్మికంగా తనిఖీ చేసిన మేయర్

- వారం రోజులుగా ఇటాచి వాహనం పనిచేయక పోవడంపై తీవ్ర ఆగ్రహం
- దాని స్థానంలో కొత్త వాహనం కొనుగోలుకు ఆదేశం
- యార్డులో వ్యర్థాల అస్త వ్యస్త డంపింగ్ పై ఆక్షేపణ
- విధులను నిర్లక్ష్యం చేస్తున్న సానిటరి ఇన్ స్పెక్టర్ సురేశ్ కు తాఖీదుకు ఆదేశం

గ్రేటర్ వరంగల్ కు ఉన్న ఏకైక వ్యర్థాల ప్రదేశం మడికొండ డంపింగ్ యార్డును నగర మేయర్ నన్నపునేని నరేందర్ సెప్టెంబర్ 17, 2016న వేకువ జామున 4.50గంటలకు ఆకస్మిక తనిఖీ చేశారు. డంపింగ్ యార్డును EE బాలముని, డిప్యూటీ కమిషనర్-2 ఇంద్రసేనారెడ్డి తో కలిసి కలియ తిరిగారు. అక్కడ ప్రస్తుతం ఉన్న పరిస్థితులను స్వయంగా మేయర్ పరిశీలించారు. నగరంలో సేకరించిన గృహ, గృహవేతర వ్యర్థాలను డుమోయింగ్ యార్డులో క్రమపద్ధతిలో డంప్ చేయక పోవడంపై తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. వ్యర్థాలను శాస్త్రీయంగా ధ్వంసం చేయకపోవడం, కుక్కలు, పందులు యాదేచ్ఛగా డంపింగ్ యార్డులో సంచరించడం, దుర్వాసన అధికంగా రావడంను గమనించిన మేయర్ యార్డు నిర్వహణ తీరుపై అసంతృప్తి వ్యక్తం చేశారు. ఇంత నిర్లక్ష్యంగా విధులు నిర్వర్తిస్తున్న మడికొండ డంపింగ్ యార్డు నిర్వహణ బాధ్యుడు సానిటరి ఇన్ స్పెక్టర్ సురేశ్ కు తాఖీదు ఇవ్వాల్సిందిగా EE బలముని, డిప్యూటీ కమిషనర్-2 ఇంద్రసేనారెడ్డి ని ఆదేశించారు. అలాగే డంపింగ్ యార్డులో అద్దె ప్రతిపాదికన తీసుకున్న ఇటాచి వాహనం వారం రోజుల నుంచి పనిచ్చాయడం లేదని డంపింగ్ యార్డులో పనిచేస్తున్న ఉద్యోగులు తెలిపారు. దీనివల్ల చెత్త

గుట్టలుగా పెరుకుపోతుందని మేయర్ దృష్టికి తీసుకువచ్చారు. డ్రైవర్ హైదరబాద్ నుండి వచ్చి వాహనంను నడుపుటదని అన్నారు. వాహనంలో కనీసం డీజిల్ కూడా లేదని వారు మేయర్ కు తెలిపారు. డంపింగ్ యార్డులో ఇటాచి వాహనం సక్రమంగా సక్రమంగా నడవకున్న నెలవారి అద్దె మాత్రం క్రమం తప్పకుండా చెల్లించడం ఏంటని అధికారులను ప్రశ్నించారు. ఇందుకు బాధ్యులపై చర్యలు తప్పవని హెచ్చరించారు. డంపింగ్ యార్డులో వ్యర్ధాల నిర్వహణకు ప్రస్తుతం ఉన్న ఇటాచి వాహనంను తీసివేసి దాని స్థానంలో కొత్త వాహనంను వరంగల్ మహా నగరపాలక సంస్థ నిధులతో కొనుగోలు చేసేలా అవసరమైన చర్యలు చేపట్టాలని మేయర్ EE బాలముని, డిప్యూటీ కమిషనర్-2 లను ఆదేశించారు.

అనంతరం మేయర్ హంటర్ రోడ్డు వెంబడి పారిశుద్ధ్యం పనులను పరిశీలించారు. అక్కడక్కడ చెత్త పేరుకు పోయి ఉండడంపై సానిటరి ఇన్ స్పెక్టర్ సాంబయ్యను ప్రశ్నించారు. పారిశుద్ధ్య పనులు క్రమం తపాకుండా చేపట్టేలా పర్యావేక్షణ చేయాలని మేయర్ సానిటరి ఇన్ స్పెక్టర్ సాంబయ్యను ఆదేశించారు.

ఇదే సమయంలో వరంగల్ పబ్లిక్ స్కూల్ ఐదురుగా లహరి అపార్ట్ మెంట్, ఎంగాల ఎంక్లేవ్ అపార్ట్ మెంట్ నూతన నిర్మాణాలు జరుగుతున్నా తీరును మేయర్ పరిశీలించారు. వీటికి గల అనుమతులను గురించ్ EE బాలముని, డిప్యూటీ కమిషనర్-2 ఇంద్రసేనరెడ్డి లను ప్రశ్నించారు. వారి వద్ద సమాచారం లభించక పోవడంతో కమిషనర్ వద్ద వాటి నిర్మాణాలకు సంబంధించిన అనుమతిలేకుండా నిర్మాణాలు చేపడితే బాధ్యులపై చర్యలు తీసుకుంటామని మేయర్ ఈ సందర్భంగా తెలిపారు.

పారిశుద్ధ్య పనుల తనిఖిల సమయంలోనే హరితహారం మొక్కల ప్రకృతిని HO సదానందంను మేయర్ అడిగి తెలుసుకున్నారు. కలక్టరేట్, ఇతర జంక్షన్ ల పరిశుభ్రతపై మేయర్ HO సదానందంను ప్రశ్నించారు. ప్రధాన కూడళ్ళు (జంక్షన్) పరిశుభ్రంగా ఉండేలా

చర్యలు తీసుకోవాలని HO ను మేయర్ ఆదేశించారు. నగరంలో పారిశుద్ధ్యంను మరింతగా మెరుగు పరిచేందుకు వీలుగా తగిన సూచనలు ఇచ్చేందుకు, వారి పనితీరును సమీక్షించేందుకు సానిటరి ఇన్ స్పెక్టర్లు, ఉద్యానవన విభాగం సిబ్బందితో సమావేశం ఏర్పాటు చేయాలని మేయర్ డిప్యూటీ కమిషనర్-2, HO లను ఆదేశించారు.

## 'ధర్మసాగర్ రిజర్వాయర్' ఘూతాపై నగర మేయర్ తీవ్ర దిగ్భ్రాంతి

- ఘటనా స్థలాన్ని సందర్శించిన మేయర్
- ఘటన జరిగిన తీరుపై ఆరా
- మృతుల కుటుంబాల ప్రగడ సానుభూతి
- ప్రమాద సంకేత సూచికలు ఏర్పాటు చేసినప్పటికీ ఘటన జరగడంపై విచారం
- 24X7 హోంగార్డులచే భద్రత ఏర్పాటుకు చర్యలు

సెప్టెంబర్ 17, 2016న ధర్మసాగర్ రిజర్వాయర్ లో విద్యార్థిని, విద్యార్థులు ఈతకెళ్లి మృతి చెందిన ఘటనపై నగర మేయర్ శ్రీ నన్నపునేని నరేందర్ తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు.

ఘటనకు సంబంధించిన సమాచారం అందిన వెంటనే మేయర్ ధర్మసాగర్ రిజర్వాయర్ లో ఘటన జరిగిన ప్రదేశానికి చేరుకున్నారు. మృతి చెందిన విద్యార్థుల భౌతిక కాయాలను పరిశీలించారు. మృతుల కుటుంబ సభ్యులను ఓదార్చారు. ఘటన జరిగిన విధానంను మేయర్ పోలీసులు, ప్రత్యక్ష సాక్షులను అడిగి తెలుసుకున్నారు. ధర్మసాగర్ రిజర్వాయర్ వద్ద ప్రమాద సంకేత సూచికలు ఉన్న ప్రమాదం జరిగి 5గురు విద్యార్థిని, విద్యార్థులు ప్రాణాలు కోల్పోవడం బాధకారమన్నారు. ఎంతో భవిష్యత్తు ఉన్న విద్యార్థులు అర్థాంతరంగా నీట మునిగి చనిపోవడం తనను కాలిచివేసిందని మేయర్ అన్నారు. మృతుల కుటుంబ సభ్యులకు తన ప్రగడ సానుభూతిని తెలిపారు. ఈ క్లిష్ట సమయంలో ఘటన నుంచి తెరుకునేలా మృతుల కుటుంబ సభ్యులకు దేవుడు మనోధైర్యంను ఇవ్వాలని

ప్రార్థిస్తున్నానని మేయర్ అన్నారు. ఇలాంటి ఘటనలు భవిష్యత్తులో పునరావృతం కాకుండా ఉండేందుకు ధర్మసాగర్ రిజర్వాయర్ వద్ద 24X7, 8 గంటల చొప్పున 3 షిఫ్ట్ ల వారీగా హోంగార్డులచే భద్రత ఏర్పాటు చేస్తామని మేయర్ నన్నపునేని నరేందర్ తెలిపారు.

# GWSCCL CEOగా సర్ఫరాజ్ అహ్మద్ నియామకం పట్ల స్టాండింగ్ కమిటీ హర్షం

- **కమిషనర్ సర్ఫరాజ్ అహ్మద్ ను సన్మానించిన మేయర్, స్టానింగ్ కమిటీ సభ్యులు**

గ్రేటర్ వరంగల్ స్మార్ట్ సిటి కార్పొరేషన్ లిమిటెడ్ (GWSCCL) మేనేజింగ్ డైరెక్టర్, ముఖ్య కార్యనిర్వహణ అధికారిగా గ్రేటర్ వరంగల్ కమిషనర్ సర్ఫరాజ్ అహ్మద్ ను నియమిస్తూ ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేయడం పట్ల వరంగల్ మహా నగరపాలక సంస్థ స్టాండింగ్ కమిటీ హర్షం వ్యక్తం చేసింది.

సెప్టెంబర్ 22, 2016న GWSCCL MD, CEO గా నియామకం అయిన శ్రీ సర్ఫరాజ్ అహ్మద్ ను మేయర్ శ్రీ నన్నపూనేని నరేందర్, కమిటీ సభ్యులు లింగం మౌనిక, బైరబోయిన దామోదర్, వద్దిరాజు గణేశ్, కాపేటి కవిత, మిర్యాల్కర్ దేవేందర్, నాగమల్ల ఝాన్సి లక్ష్మి లు స్టానింగ్ కమిటీలో శాలువా, పుష్పగుచ్ఛలతో సత్కరించారు.

## ఆదాయ వనరుల పెంపుపై దృష్టి సారించండి

- ఆస్తిపన్ను, ఇతర పన్నులు 100 శాతం వసూలు లక్ష్యంగా ముందుకు సాగాలి
- అభివృద్ధి పనులకు నిధుల వెచ్చింపుపై వెనుకాడోద్దు
- ఇంజనీరింగ్ నిర్మాణ పనుల్లో పారదర్శకత, జవాబుదారీతనం కోసం ఇక నుంచి ప్యాకేజీల వారీగా పనులు
- జమ్మ ఖర్చులపై ప్రతినెలా, అభివృద్ధి పనులపై ప్రతివారం స్టాండింగ్ కమిటీ సమీక్ష
- జామా ఖర్చు వివరాలు అసమగ్రంగా అందజేతపై స్టాండింగ్ కమిటీ అకౌంట్ విభాగంపై ఆగ్రహం
- అభివృద్ధి పనులను క్షేత్రస్థాయిలో వేగరమ్ చేయాలని అధికారులకు కమిటీ ఆదేశం

గ్రేటర్ వరంగల్ పరిధిలో చేపట్టనున్న అభివృద్ధి పనులకు వెచ్చించే నిధులు అంతకంతకూ పెరుగుతున్నందున ఆదాయ వనరుల పెంపుదలపై అధికారులు ప్రత్యేక దృష్టి సారించాలని మేయర్ నన్నపునేని నరేందర్ అధ్యక్షతన గల స్టాండింగ్ కమిటీ అధికారులను ఆదేశించింది.

ఆస్తి పన్ను, ఖాళీస్థలాలపై విధించే పన్ను, నీటి పన్ను, షాపింగ్, ట్రేడ్ లైసెన్స్, భావనా అనుమతులు, ప్రచార ప్రకటన బోయర్డులు, స్లాటర్ హౌజ్ పన్నులు, ఇతర

పన్నులు 100 శాతం వసూలు లక్ష్యంగా ముందుకు సాగాలని మేయర్ నన్నపునేని అన్నారు. ఇందుకు తమవంతు పూర్తి సహకారం ఉంటుందని మేయర్ స్పష్టం చేశారు.

సెప్టెంబర్ 22, 2016న వరంగల్ మహా నగరపాలక సంస్థ ప్రధాన కార్యాలయంలో మేయర్ శ్రీ నన్నపునేని నరేందర్ అధ్యక్షతన స్టాండింగ్ కమిటీ సమ్మేవేశం జరిగింది. ప్రస్తుత ఆర్థిక సంవత్సరం ప్రారంభం నుంచి ఆగష్టు 31 వరకు వరంగాల మహా నగరపాలక సంస్థ ఆదాయ వ్యయాలను స్టాండింగ్ కమిటీ పరిశీలించింది. జూనియర్ అకౌంట్ అధికారి వై.ఉమాకాంత్, అకౌంటెంట్ ఎస్కే.జాకీర్ హుస్సేన్ ఆదాయ, వ్యయాలను సభ్యులకు చదివి వినిపించారు.

ఒక్కో అంశం వారీగా సుదీర్ఘంగా చర్చించిన కమిటీ పలు అంశాల్లో మెరుగైన పనితీరును సనబరిచేందుకు అనుసరించాల్సిన పద్దతులు, అనుసరించాల్సిన వ్యూహాలపై దిశానిర్దేశం చేశారు.

గత, ప్రతుత ఆర్థిక సంవత్సరాల్లో త్రిమసికాల వారీగా సరిపోల్చుత్తు ఆదాయ, వ్యయాల వివరాలు ఇక నుంచి సిద్ధం చేయాలని స్టాండింగ్ కమిటీ అకౌంట్ విభాగం అధికారులను ఆదేశించింది. ఆస్తి పన్ను మూడింపును పారదర్శకంగా చేపట్టే ఆస్తులకు సరిపడా ప్రజలు పన్ను చెల్లించేలా జాగ్రత్తపద్దాలన్నారు. వాణిజ్య జోన్ లో గృహాలు ఉంది, గృహాల్లో కొంత భాగం వాణిజ్య కార్యకలాపాలకు ఉపయోగిస్తుంటే అంతా మేర లెక్కింపు జరిపి ఆస్తి పన్ను వసూలు చేయాలన్నారు. ఖాళీ స్థలాలపై పన్ను వసూలు అంతంత మాత్రంగా ఉండడంపై కమిటీ అసంతృప్తి వ్యక్తం చేసింది. ఖాళీ స్థలాల యజమానులు పన్ను చెల్లింపు నిర్లక్ష్య ధోరణి పెరుగుతుందన్నారు. ఖాళీ స్థలాలను పరిశుభ్రంగా ఉంచుకోకపోవడం వల్ల డెంగ్యూ, మలేరియా వంటి వ్యదుల బారిన ప్రజలు పడుతున్నారన్నారు. పరిశుభ్ర నగర కల నీరుగారిపోతుందని మేయర్ అధ్యక్షతన గల కమిటీ అభిప్రాయపడింది. ఇలాంటి

వారికి నోటీసులు కారి చేసి భారీ జరిమానా విధించాలని కమిటీ అధికారులను ఆదేశించింది. గృహ అవసరాల కోసం కుళాయి కనెక్షన్ తీసుకొని వాణిజ్య అవసరాలకు నల్ల కనెక్షన్ వినియోగిస్తున్న వారికి నోటీసులు వెంటేనే జారీ చేయాలన్నారు. వారంరోజుల్లో మార్పిడి చేసుకోకపోతే నల్లా కనెక్షన్ ను తొలగించాలన్నారు. ఇప్పటికే 18,000 మంది గృహ కనెక్షన్ తీసుకొని వాణిజ్య అవసరాలకు నల్ల నీటిని ఉపయోగిస్తున్నట్లు గుర్తించిన దృష్ట్యా వీరిని వెంటనే వాణిజ్య వినియోగదారుల క్రిందకు తీసుకురావాలన్నారు. రూ.1/- కె నల్లా కనెక్షన్ క్రింద అర్హులందరికి నల్లా కనెక్షన్ ఇవ్వాలని ఇంజనీరింగ్ అధికారులను కమిటీ ఆదేశించింది. నగరంలో వ్యాపారం చేస్తున్న వారిలో సగం మందికి ట్రేడ్ లైసెన్స్ లు లేవని కమిటీ అభిప్రాయపడింది. వెంటనే క్షేత్రస్థాయిలో సర్వే నిర్వహించి వ్యాపారం చేస్తున్న వారందరూ ట్రేడ్ లైసెన్స్ పోడెలా తద్వారా ఆదాయం వృద్ధి అయ్యేలా చర్యలు తీసుకోవాలన్నారు. వ్యాపార సంస్థలు, దుకాణాల యజమానులు తాము ఉత్పత్తి చేస్తున్న చెత్తజు పన్ను చెల్లించేలా చూడాలని స్పష్టం చేసింది.

గ్రేటర్ వరంగల్ లో పారిశుద్ధ్య విభాగంలో నిధులు నిర్వర్తిస్తున్నా సానిటరి ఇన్ స్పెక్టర్లు, జావాన్లు, పారిశుద్ధ్య కార్మికులకు వేరు వేరు డ్రెస్ కోడ్ ను అమలు చేయాలన్నారు. వారి డ్రెస్ పై పోలీస్ ల మాదిరి వారి పేరు ఉండేలా చూడాలని కమిటీ MHO ను ఆదేశించింది. 15 రోజుల్లో వారు డ్రెస్ తో విధులకు హాజరయ్యేలా చూడాలని పేర్కొంది. డ్రెస్ కట్టించుకున్న వారికి డబ్బులు తిరిగి రీ-ఎంబర్స్ చేయాలని పేర్కొంది, గ్రేటర్ వరంగల్ పరిధిలోని, ప్రధాన కార్యక్రమాలతో మరుగుదొడ్ల నిర్వహణ అస్తవ్యస్తంగా ఉందని , నిర్వహణను ASCI సహకారంతో మెరుగు పర్చాలని సూచించింది. అవసరమైతే ASCI వాళ్ళ సహకారంతో మరమ్మత్తులు చేపట్టాలని సూచించింది. అదే విధంగా సమీకృత స్లాటర్ హౌస్ ఎక్కడ నిర్మిస్తే బాగుంటుందో క్షేత్రస్థాయిలో పరిశీలించి స్థలాలను ఖరారు చేయాలని

కమిటీ పారిశుద్ధ్య విభాగం, ఇంజనీరింగ్ అధికారులను ఆదేశించింది. భావనా అనుమతులకు సంబందించి ఇప్పటికే అనుమతులు మంజూరు చేసి ఫండ్ ట్రాన్స్ ఫర్ అయిన భవనాలపై ప్రత్యేక దృష్టి సారించాలని కమిటీ అధికారులను ఆదేశించింది. నల్లా కనెక్షన్ కు సంబంధించి రోడ్డు కటింగ్ చార్జ్ ఒక్కొక్కరికి ఒక్కో విధంగా వసూలు చేయడంపై కమిటీ అధికారులపై మండిపడింది. ఇక నుంచి అలా జరగకుండా చూడాలని ఇంజంరింగ్ అధికారులను హెచ్చరించింది. రోడ్డు కటింగ్ అయిన వెంటనే సదరు రోడ్డును ప్రమాదాలు జరగకుండా సమం చేయాలన్నారు. ఇందుకు లబ్దిదారుడు చెల్లించిన నిధులను చెల్లించాలని సూచించింది. గ్రేటర్ లో అడ్వర్ టైజ్ మెంట్ ట్యాంక్ అతి తక్కువ కేవలం 10 శాతం వసూలు కావడంపై కమిటీ సిటి ప్లానర్ పై ఆగ్రహం వ్యక్తం చేసింది. క్షేత్రస్థాయిలో థర్డ్ పార్టీచే సర్వే చేపించి 100శాతం పన్ను వసూలు చేయాలని ఆదేశించింది. ఇందుకు వెంటనే టెండర్ను పిలవాలని పేర్కొంది. శిథిలావస్థకు చేరిన ప్రచార బోర్డును తొలగించాలని ఆదేశించింది. ఇక నుంచి గ్రేటర్ వరంగల్ లో జరుగే బహిరంగ పబ్లిక్ మీటింగ్ లకు పోలీసుల అనుమతితో పాటు వరంగల్ మహా నగరపాలక సంస్థ అనుమతి తప్పనిసరి అని కమిటీ అభిప్రాయ పడింది. ఆ దిశగా కౌన్సిల్ లో తీర్మానం చేయడంతో పాటు పోలీస్ కమిషనర్ కు లేఖ రాయాలని కమిటీ అధికారులను ఆదేశించింది.

కొత్తగా 12 మంది యువతను లైసెంస్డ్ సర్వేయర్స్ గా తీసుకునేందుకు నోటిఫికేషన్ జారీ చేయాలని కమిటీ అభిప్రాయపడింది. ఔట్ సోర్సింగ్ ఏజెన్సీల విధివిధానాలు వచ్చే మీటింగ్ లో కమిటీ ముందు ఉంచాలని కమిటీ అధికారులను ఆదేశించింది. సమావేశ వివరాలను అందరూ విభాగాల అధిపతులకు పంపాలని కమిటీ సెక్రటరీని ఆదేశించింది.

అనంతరం మేయర్ త్రైమాసిక ఖర్చులపై సమీక్షించింది. ఖర్చు ఎన్ని రకాలుగా ఉందో, ఖర్చు దేనిపై పెడుతున్నామో వంటి వివరాలను స్పష్టంగా ఆదాయ వ్యయాల్లో నివేదికల్లో

పొందు పరచాలని కమిటీ అకౌంట్ విభగాలకు సూచించింది. వరంగల్ మహా నగరపాలక సంస్థ కి ఎన్ని బ్యాంక్ అకౌంట్స్ ఉన్నాయి, కరెంట్ బ్యాలెన్స్, బ్యాలెన్స్ షీట్ వంటి వివారాలను సంగ్రంగా అంద జేయాలని సూచించింది.

బతుకమ్మ పండుగ త్వరలో జరగనున్న దృష్ట్యా చేపట్టాల్సిన పనులు, లైటింగ్ వంటి వాటిపై తక్షణమే దృష్టి స్తరించి పనులు ప్రారంభించాలని కమిటీ అధికారులను ఆదేశించింది. ఇక నుంచి ఆదాయ, వ్యాయాలపై నెలకు ఒకసారి, అభివృద్ధి కార్యక్రమాలపై వారంకు ఒకసారి సమావేశం అవ్వాలని కమిటీ నిర్ణయించింది.

ఈ సమావేశంలో కమిషనర్ సర్ఫరాజ్ అహ్మద్, కమిటీ సభ్యులు లింగం మౌనిక, బైరబోయిన దామోదర్, వద్దిరాజు గణేశ్, కవిత కాపేటి, మిర్యాల్ కర్ దేవేందర్, నాగమల్ల ఝాన్సి లక్ష్మి, అదనపు కమిషనర్ షాహిద్ మసూద్, SE అద్బుల్ రహమాన్, CP రాజేంద్ర ప్రసాద్ నాయక్, సెక్రటరీ నాగరారావు, డిప్యూటీ కమిషనర్-1,2, వై.సురేందర్ రావు, ఇంద్రసేన రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# వరద ముంపు ప్రాంతాల ప్రజలను సురక్షిత ప్రదేశాలకు తరలించేందుకు 7 రెస్క్యూ బృందాల ఏర్పాటు

భారీ వర్షాల వల్ల జలమయమైన లోతట్టు ప్రాంతాల ప్రజలను సురక్షిత ప్రాంతాలకు తరలోంచేందుకు వార్డుల వారిగా ప్రత్యేకంగా 7 Rescue Teams(సహాయ పరిరక్షక) బృందాలను ఏర్పాటు చేసినట్లు మేయర్ నన్నపునేని నరేందర్, కమిషనర్ శ్రీ సర్ఫరాజ్ అహ్మద్ సెప్టెంబర్ 23, 2016న ఒక ప్రకటనలో తెలిపారు. ఉప కార్యనిర్వాహక ఇంజనీరు నేతృత్వంలో పని చేసే 7గురితో కూడిన బృందంలో ఇద్దరు AE లు, ఇద్దరు సానిటరి ఇన్ స్పెక్టర్లు, ఇద్దరు వర్క్ ఇన్ స్పెక్టర్లు ఉంటారన్నారు. అత్యవసర సమయంలో వరద భాధిత, నీట మునిగిన ఇళ్ల ప్రజలను సురక్షుత ప్రదేశాలు (పునరావాస ప్రదేశాలకు) తరలించేందుకు ఈ బృందాలు 24X7పనీచస్తాయన్నారు. వాటర్ ట్యాగ్ నేషన్ అయినప్పుడే, ఈ బృందాలు వెంటనే స్పందించి ప్రవాహానికి ఉన్న ప్రతి బంధకాలను తొలగిస్తామని మేయర్, కమిషనర్ తెలిపారు.

# విపత్కర పరిస్థితులను ఎదుర్కొనేందుకు సర్వసన్నద్ధం

- ప్రత్యేకంగా కొన్సల్ రూం ఏర్పాటు
- సమస్యలుంటే వరంగల్ మహా నగరపాలక సంస్థ టోల్ ఫ్రీ నెంబర్ 0870-2500781, 18004251980, 9100900761 కాల్ చేయండి.
- నగర ప్రజలకు మేయర్, కమిషనర్ విజ్ఞప్తి

భారీ వర్షాల వల్ల గ్రేటర్ వరంగల్ నగరం ఏలాంటి విపత్కర పరిస్థితులు ఎదురైనా ఎదుర్కొనేందుకు వరంగల్ మహా నగరపాలక సంస్థ యంత్రాంగం సర్వసన్నద్ధంగా ఉందని మేయర్ నన్నపునేని నరేందర్, కమిషనర్ సర్ఫరాజ్ అహ్మద్ సెప్టెంబర్ 23, 2016న ఒక ప్రకటనలో తెలిపారు.

ఇప్పటికే క్షేత్రస్థాయిలో పునరావాస, సహాయ కార్యక్రమాలు చేపట్టడంలో వరంగల్ మహా నగర పాలక సంస్థ అధికారులు, ఉద్యోగులు, పారిశుద్ధ్య సిబ్బంది కార్యోన్ముఖులై ఉన్నారన్నారు. అదే విధంగా ఇంకా క్షేత్రస్థాయిలో ఏమైనా ఇబ్బందులు ఎదుర్కుంతే సంబంధింత ప్రజలు కానీ, పౌరులు కానీ సహాయంకై కాల్ చేసేందుకు 24X7 (24గంటలు) పనిచేసే టోల్ ఫ్రీ నెంబరులు 18004251980, 0870-2500781, 9100900761 లను వరంగల్ మహా నగరపాలక సంస్థ ప్రధాన కార్యాలయంలో ప్రత్యేకంగా ఏర్పాటు చేశామని మేయర్, కమిషనర్ ప్రకటనలో పేర్కొన్నారు.

అదే విధంగా కలెక్టరేట్ లో ఏర్పాటు చేసిన కంట్రోల్ రూం నెంబరు 18004252747 కు గ్రేటర్ వరంగల్ నుంచి వచ్చే ఫిర్యాదుల స్వీకరణకు 24 గంటలు అందుబాటులో ఉండేలా ముగ్గురు ఉద్యోగులను డిప్యూట్ చేశామన్నారు.

# ప్రాణ, ఆస్తి నష్ట నివారణకు ప్రథమ ప్రాధాన్యం ఇస్తున్నాం:

# ఉప ముఖ్యమంత్రి

ఇటీవల కురిసిన భారీ వర్షాల వల్ల జిల్లాలలో ప్రాణ, ఆస్తి నష్టంను నివారించేందుకు ప్రథమ ప్రాధాన్యం ఇస్తున్నామని రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి శ్రీ కడియం శ్రీహరి పేర్కొన్నారు.

సెప్టెంబర్ 23, 2016న గ్రేటర్ వరంగల్ నగరంలోని అమరావతి, లక్ష్మీగణపతి కాలనీ, SR నగర కాలనీల్లో రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి, నగర మేయర్ నన్నపునేని నరేందర్, శాసనసభ్యులు ఆరూరి రమేశ్, కమిషనర్ సర్ఫరాజ్ అహ్మద్ లతో కలిసి ముంపు ప్రాంతాలను పరిశీలించారు. అమరావతి నగర్ చెరువు కట్ట తెగడం వల్ల నీటమునిగిన వాజ్ పేయి కాలనీ, సమ్మయ్య నగర, TV టవర్ కాలనీ, వికాస్ నగర్, ఆకాష్ కాలనీ ప్రజలను అమీప పునరావాస కేంద్రాలకు తరలించాలని RDO వెంకట మాధవరావు, వరంగల్ మహా నగరపాలక సంస్థ అధికారులకు సూచించారు. అనంతరం లక్ష్మీగణపతి కాలనీ, SR నగర్ లలో దెబ్బతిన్న ఇళ్లను పరిశీలించి బాధితులకు ప్రభుత్వ పరమైన సాయం అందేలా కృషి చేస్తామన్నారు.

ఈ సందర్భంగా ఉప ముఖ్యమంత్రి శ్రీ కడియం శ్రీహరి మాట్లాడుతూ గతోలో ఎప్పుడు లేని విధంగా వర్షపాతం నమోదు కావడం వల్ల జిల్లాలో గోదావరి మినహా అన్నీ వాగులు, వల్కలు పొర్లి పొంగుతున్నాయన్నారు. చెరువులు జలకళను సంతరించుకున్నాయన్నారు. నగరంలో వడ్డేపల్లి చెరువు (రిజర్వాయర్), నోమిడి చెరువు మత్తడి పోస్తుందని ఉప ముఖ్యమంత్రి పేర్కొన్నారు. ప్రస్తుతానికి వరంగల్ మహా నగరపాలక సంస్థ అధికారులు, సిబ్బంది, రెవెన్యూ, పోలీస్, ఇరిగేషన్ అధికారులు సహాయ కార్యక్రమాలను ముమ్మరం చేశామని అన్నారు. ప్రాణ, ఆస్తి నష్టం కలగ కుండ ప్రస్తుతానికి జాగ్రత్తలు

చేపడుతున్నామన్నారు. వర్షాలు, వరదలు తగ్గితే పూర్తి స్థాయిలో సహాయ కార్యక్రమాలు చేపడుతామని ఉప ముఖ్యమంత్రి పేర్కొన్నారు. గ్రేటర్ వరంగల్, జిల్లా ప్రజలు ఇందుకు తమ వంతు సహకారం అందివ్వలన్నారు. ప్రభుత్వ పునరావాస కేంధ్రాలకు బాధితులు తరలి వెళ్లాలని ఉప ముఖ్యమంత్రి కోరారు.

# అధికారులు అప్రమత్తంగా ఉండండి

- ✓ చెరువులు, రిజర్వాయర్ ల నీటి మట్టంను అనుక్షణం గమనించాలి
- ✓ లోతట్టు ప్రాంతాల ప్రజలను శిరక్షిత ప్రాంతాలకు తరలించాలి.
- ✓ ప్రాణ, ఆస్తి నష్టం వాటిల్లకుండా జాగ్రత్తపడాలి
- ✓ శిథిలావస్థకు చేరుకున్న భవనల్లో ప్రజలను ఖాళీ చేయించి పునరావాస కేంద్రాలకు తరలించాలి
- ✓ అంటూ వ్యాధులు ప్రబలకుండా జాగ్రత్తపడాలి
- ✓ ప్రజా ఫిర్యాదులపై తక్షణమే స్పందించాలి
- ✓ కమ్యూనికేషన్, విద్యుత్ ను పునరుద్ధరించండి.
- ✓ ప్రమాదకరమైన విద్యుత్ తీగలు, చెట్టుకొమ్మలను తొలగించండి.
- ✓ రోడ్లకు తక్షణం తాత్కాలిక మరమత్తులు చేపట్టండి.
- ✓ మేయర్ నన్నపునేని నరేందర్

సెప్టెంబర్ నెల 27 వరకు గ్రేటర్ వరంగల్ వ్యాప్తంగా భారి, అతి భారి వర్షాలు కురిసే అవకాశం ఉందని వాతావరణ నిపుణులు హెచ్చరిస్తున్న దృష్ట్యా గ్రేటర్ అధికారులు, ఉద్యోగులు ఎలాంటి విపత్కర పరిస్థితినైన సమర్ధవంతంగా ఎదుర్కొనేందుకు సర్వసన్నద్ధంగా ఉండాలని మేయర్ నన్నపునేని నరేందర్ ఆదేశించారు. అర్షాలు ముగిసే వరకు అనుక్షణం అప్రమత్తంగా ఉంటూ ఆస్తి, ప్రాణ నష్టాలు జరగకుండా అవసరమైన అన్నీ ఏర్పాట్లను చేయాలని మేయర్ విభాగాల అధిపతులు, ఉద్యోగులకు సూచించారు. ఈ మేరకు మేయర్ సెప్టంబర్ 24, 2016న విభాగాల అధిపతులతో ఫోన్ లో మాట్లాడారు.

గ్రేటర్ వరంగల్ పరిధిలోని చెరువులు, రిజర్వాయర్ లు ఇప్పటికే నిండుకుందాలను తలపిస్తున్నందున వాటి నీటిమట్టాలను కనిపెట్టుకుంటూ ఉండాలన్నారు. ప్రమాద స్థాయికి నిటిమట్టం చేరుకోగానే తూములు ఎత్తి దిగువ భాగానికి నిటిని విడుదల చేయాలన్నారు. అంతకు ముందు ముంపు ప్రాంతాల ప్రజలకు జల ప్రవాహంపై హెచ్చరికలు జారీ చేయాలన్నారు. లోతట్టు ప్రాంతాల ప్రజలకు ఇప్పటికే చాలా వరకు వరంగల్ మహా నగరపాలక సంస్థ ఏర్పాటు చేసిన 12 కేంద్రాలకు తరలించామని అవసరమైతే ప్రమాదం పొందివుంటే మరింత మందిని సురక్షిత ప్రాంతాలకు రెస్క్యూ బృందాలను తరలించాలన్నారు. శిథిలవస్థకు చేరుకున్న భవనాల్లో నివాసం ఉంటున్న ప్రజలను ఖాళి చేయించాలన్నారు. వర్షాలు తగ్గుముఖం పట్టినందున సహాయ, పునరావాస కార్యక్రమాలను వేగిరమ్ చేయాలని మేయర్ అధికారులని విడివిడిగా ఫోన్ లో ఆదేశించారు. ముందుగా విద్యుత్, కమ్యూనికేషన్ ను పునరుద్ధరించాలన్నారు. రోడ్డుకు అడ్డుగా ఉన్న మట్టి పెళ్ళాలు, చెట్టు కొమ్మలు, చెట్లను తొలగించాలన్నారు. దెబ్బతిన్న ప్రధాన, అంతర్గత రోడ్లకు తక్షణమే తాత్కాలిక మరమత్తులను చేపట్టి ప్రజా రవాణాకు అనుకూలంగా తీర్చిదిద్దాలన్నారు. ప్రజా ఫిర్యాదులు, టోల్ ఫ్రీ నెంబరుకు వచ్చే ఫిర్యాదులు, విజ్ఞప్తులపై తక్షణమే స్పందించాలని మేయర్ అధికారులను ఆదేశించారు. భారి వర్షాల వల్ల పలు కాలనీల్లో నీరు నిలిచి పోవడంతో దోమలు వృద్ధి చెందే అవకాశం ఉందని, అంటూ వ్యాదులు విజృంభించే అవకాశం ఉన్న దృష్ట్యా ప్రజారోగ్య పరిరక్షణపై పారిశుద్ధ్య విభాగం ప్రత్యేక దృష్టి సారించాలన్నారు. దోమల వృద్ధిని అరికట్టేందుకు చర్యలు చేపట్టడంతో పాటు, పారిశుద్ధ్య కార్యక్రమాలను క్షేత్రస్థాయిలో వేడిరామ్ చేయాలన్నారు. త్రాగినీరు అందేలా జాగ్రత్త పాడాలన్నారు. నగర పాలక అధికారులు సమిష్టిగా అస్తవ్యస్త్య పరిస్థితులను చక్కదిద్దాలని మేయర్ విడివిడిగా అధికారులతో ఫోన్లో మాట్లాడి ఆదేశాలు జారీ చేశారు.

## మేయర్, కమిషనర్ కు ఉప కుఖ్యమంత్రి, జిల్లా కలెక్టర్ ప్రశంస

గ్రేటర్ వరంగల్ పరిధిలో గాథలో ఎన్నడూలేనివిధంగా రికార్డు స్థాయిలో వర్షం కురిసినప్పటికి ప్రజల ప్రాణ, ఆస్తి నష్టం జరగకుండా నగరపాలక సంస్థ అధికారులను సమన్వయ పరచడంలో మేయర్ నన్నపునేని నరేందర్, కమిషనర్ సర్ఫరాజ్ అహ్మద్ విశేష కృషి చేశారని ఉప ముఖ్యమంత్రి కడియం శ్రీహరి, జిల్లా కలెక్టర్ వాకాటి కరుణా అభిమందించారు. సెప్టెంబర్ 24, 2016న కలెక్టరేట్ సమావేశ మందిరంలో ఉప ముఖ్యమంత్రి భారీవర్గాలపైసమీక్షా సమావేశం నిర్వహించారు. వర్షాలు తగ్గుముఖం పట్టినందున సహాయ, పునరావాస కార్యక్రమాలను మరింత వేగిరం చేయాలని ఉప ముఖ్యమంత్రి మేయర్, కమిషనర్ కు సూచించారు. దెబ్బతిన్నారోడ్లను చక్కదిద్దాలన్నారు.

## ఉద్యోగులు, అధికారులకు సెలవులు రద్దు : కమిషనర్

గ్రేటర్ వరంగల్ పరిధిలో సెప్టెంబర్ 27, 2016 వరకు మోస్తరు నుంచి భారీ, అతి భారీ వర్షాలు కురిసే అవకాశామ్ ఉందని వాతావరణ శాఖ స్పష్టం చేసినందున ఎలాంటి పీపత్కర పరిస్థితులనైనా ఎదుర్కొనేందుకు విలుగా నగరపాలక సంస్థ ఉద్యోగులు, అధికారులకు సెప్టెంబర్ 27, 2016 వర్కు సెలవులను రద్దు చేస్తున్నట్లు కమిషనర్ సర్ఫరాజ్ అహ్మద్, సెప్టెంబర్ 24, 2016న ఒక ప్రకటనలో తెలిపారు.

సెప్టెంబర్ 25, 2016న సైతం అత్యవసర సమస్యలు ఏమైనా ఉంటే ఎదుర్కొనేందుకు సర్వసన్నద్ధంగా ఉండాలని కమిషనర్ అధికారులకు, ఉద్యోగులకు సూచించారు. అనుమతి లేకుండా ప్రధాన కార్యస్థానం(హెడ్ క్వాటర్స్) విడిచి వెళ్లవద్దని ఆదేశించారు. వర్షాలు తగ్గుముఖం పట్టినందున సెప్టెంబర్ 25, 2016న ఉదయం నుంచి క్షేత్రస్థాయిలో పర్యటించి సహాయ, పునరావాస కార్యక్రమాలను వేగిరమ్ చేయాలని ఆదేశించారు.

## పారిశుద్ధ్య పర్యవేక్షకులు, జవాన్ లు, PH వర్కర్ లు ఆదివారం విధులకు హాజరు కావాలి : కమిషనర్

నగరంలో భారీగా కురిసిన వర్షాల వల్ల నీరు స్టాగినేట్ అయి అంటూ వ్యాధులు ప్రబలే అవకాశం ఉన్న దృష్ట్యా పారిశుద్ధ్య పర్యవేక్షకులు, జవాన్ లు, PH వర్కర్ లు క్షేత్రస్థాయిలో పారిశుద్ధ్య కార్యక్రమాలను యుద్ధ ప్రతిపాదికన చేపట్టాలన్నారు. ఈ నెల 25న (ఆదివారం) ప్రభుత్వ సెలవు దినం రోజున సైతం విధులకు హాజరు కావాలని కమిషనర్ ఆదేశించారు. నగర మేయర్, తాను సెప్టెంబర్ 25, 2016న వెకుమ జామునే నగరంలో జరుగుతున్న పారిశుద్ధ్య కార్యక్రమాలు జరుగుతున్నా తీరును క్షేత్రస్థాయిలో తనిఖీ చేస్తామని కమిషనర్ ప్రకటనలో పేర్కొన్నారు.

## లోతట్టు ప్రాంతాలను సందర్శించిన కమిషనర్ సర్ఫరాజ్ అహ్మద్

- సహాయ,పునరావాస కార్యక్రమాలను వేగిరం చేయాలని అధికారులకు ఆదేశం

నగరంలో మూడు రోజులుగా కురుస్తున్న భారీ వర్షాలకు జలమయం అయిన లోతట్టు ప్రాంతాలను కమిషనర్ శ్రీ సర్ఫరాజ్ అహ్మద్ సెప్టెంబర్ 24, 2016న పరిశీలించారు.

మొదట అమరావతి నగర్ లో కమిషనర్ పర్యటించారు. ఇటీవల కురిసిన భారీ వర్షాలకు తెగిన అమరావతి చెరువు కట్టాను పరిశీలించారు. మరమత్తులు సాధ్యమైనంత త్వరగా చేపట్టాలని ఇరిగేషన్, నగరపాలక అధికారులను ఆదేశించారు. అనంతరం వరుసగా రాజీవ్ నగర్, సమ్మయ్య నగర్, జవహర్ నగర్ కాలనీ, ఖిలా వరంగల్, అగర్తలా ప్రాంతాలను కమిషనర్ సందర్శించారు.నీట మునిగిన ఇళ్లకు సంబంధించి బాధిత ప్రజలను పూర్తి స్థాయిలో సమీప కేంద్రాలకు తరలించి పునరావాసం కల్పించాలని రెవెన్యూ, నగర పాలక అధికారులను ఆదేశించారు. గ్రేటర్ వరానగల్ పరిధిలోని చెరువుల వద్ద నీటి మట్టం ఎప్పటికప్పుడు కనిపెట్టుకుంటూ ఉండాలని కమిషనర్ ఇంజనీరింగ్ అధికారులను ఆదేశించారు. చెరువుల వద్ద అవాంఛనీయ ఘటనలు జరగకుండా రక్షణ చర్యలు చేపట్టాలని సిటి ప్లానింగ్ అధికారులను కమిషనర్ ఆదేశించారు.

## మేయర్ నన్నపూనేని నరేందర్, కమిషనర్ సర్ఫరాజ్ అహ్మద్ కు ఉప ముఖ్యమంత్రి, జిల్లా కలెక్టర్ ప్రశంస

- నగరంలో ఆస్తి, ప్రాణ నష్టం జరగకుండా చర్యలు చేపట్టారన్న ఉప ముఖ్యమంత్రి, కలెక్టర్
- వర్షాల వల్ల దెబ్బతిన్న ఇళ్లకు పరిహారం అందించాలని మేయర్ ఉప ముఖ్యమంత్రి కి విజ్ఞప్తి

భారీ వర్షం కురిసినప్పటికి గ్రేటర్ వరంగల్ లో ఆస్తి, ప్రాణ నష్టం జరగకుండా చూడడంలో నగర మేయర్ నన్నపునేని నరేందర్, కమిషనర్ సర్ఫరాజ్ అహ్మద్ చేసిన కృషి ప్రశంసనీయమని రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి, జిల్లా కలెక్టర్ వాకాటి కరుణ అన్నారు.

సెప్టెంబర్ 24, 2016న కలెక్టరేట్ లోని మీటింగ్ హాల్ లో భారీ వర్షాల వల్ల జిల్లాలో నీట మునిగిన ప్రదేశాలు, ప్రస్తుత పరిస్థితిపై రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి కడియం శ్రీహరి అన్ని ప్రభుత్వ శాఖ అధికారులతో సమీక్షించారు. సమావేశానికి మేయర్ నన్నపునేని నరేందర్, జిల్లా కలెక్టర్ వాకాటి కరుణ, కమిషనర్ సర్ఫరాజ్ అహ్మద్ లు హాజరయ్యారు.

గ్రేటర్ వరంగల్ పరిధిలో రికార్డు స్థాయిలో వర్షాలు కురిసినప్పటికి ప్రాణ నష్టం జరగకుండా చూడడంలో మేయర్, కమిషనర్ సఫలం అయ్యారని అన్నారు. నగరంలో ప్రధాన, అంతర్గత రోడ్లు చాలా వరకు దెబ్బతిన్నాయని వాటికి తక్షణం మరమత్తులు చేపట్టాలని ఉప ముఖ్యమంత్రి మేయర్, కమిషనర్ కు సూచించారు. నగరంలోని చెరువుల వద్ద నీటిమట్టంను కనిపెట్టుకొని ఉండాలన్నారు.

మేయర్ శ్రీ నన్నపునేని నరేందర్ మాట్లాడుతూ ప్రాణ నష్టం జరగకుండా చూడడంలో సఫలం అయిన అక్కగక్కడ ఆస్తి నస్తమ్ జరిగిందన్నారు. పలు ఇళ్లలోని గృహోపరికరాలు, ధాన్యం గింజలు, వాహనాలు నీట మునిగి పాడైపోయాయన్నారు. లోతట్టు ప్రాంతాల్లోని ఇళ్ళు దెబ్బతిన్నాయని అన్నారు. అక్కడక్కడ ఇళ్ళు కూలిపోయాయన్నారు. బీడీ కార్ఖానా, కంప్యూటర్ కేంద్రాలతో సాజ పలు వాణిజ్య దుకాణాలు నీట మునిగి వస్తువులు, పరికరాలు పనికిరాకుండా పోయాయన్నారు. నగరంలో ఆస్తుల నష్టానికి ప్రభుత్వ పరంగా సాయం అందించాలని మేయర్ ఉప ముఖ్యమంత్రికు తెలిపారు. ఈ నెల 27న జరిగే క్యాబినెట్ భేటీలో ఈ అంశాలపై చేర్చించి ప్రభుత్వ పరంగా బాధితులకు సహాయం అందేలా చూస్తామన్నారు. నగరంలోని దెబ్బతిన్న R&D అధికారులతో మరమత్తులు చేపట్టేలా చూడాలని మేయర్ ఉప ముఖ్యమంత్రికు విజ్ఞప్తి చేశారు. జిల్లా కలెక్టర్ సైతం మేయర్, కమిషనర్ ను ప్రశంసించారు.

# గ్రేటర్ లో పునరావాస కేంద్రాలు 12 కు పెంపు

- సహాయ కార్యక్రమాలు వేగిరం
- పారిశుద్ధ్యంపై ప్రత్యేక దృష్టి

వరంగల్ మహా నగరపాలక సంస్థ పరిధిలో గత మూడు రోజుల నుంచి ఎడతెరిపి లేకుండా కురుస్తున్న భారీ వర్షాలకు జలమయమైన లోతట్టు ప్రాంతాల ప్రజలకు, పునరావాసం కల్పించేందుకు ఇప్పటికే 7 పునరావాస కేంద్రాలను ఏర్పాటు చేసిన వరంగల్ మహా నగరపాలక సంస్థ సెప్టెంబర్ 24, 2016న అదనంగా మరో 5 కేంద్రాలను తెరిచింది. దీంతో వరంగల్ లో మొత్తం 12 పునరావాస కేంద్రాలు వరంగల్ మహా నగరపాలక సంస్థ ముంపు బాధితుల సహాయం ఏర్పాటు చేసినట్లయింది. వీటిలో 2242 మండి ముంపు బాధితులకు పునరావాసం కల్పించింది. పునరవసంతోనే సరిపెట్టకుండా బాధితులకు భోజనం, సురక్షిత త్రాగు నీరు, దుప్పట్లు, వైద్య సహాయం, అత్యవసర మందులు సైతం కేంద్రాల వద్ద మేయర్ నన్నపూనేని నరేందర్ ఆదేశాల మేరకు నగరపాలక అధికారులు అందుబాటులో ఉంచారు. ఇళ్ళు నీట మునిగి పునరావాస కేంద్రాలకు రాని బాధితులను స్థానిక కార్పొరేటర్ల సహాయంతో అధికారులు కేంద్రాలకు తరలిస్తున్నారు. కొన్ని చోట్ల స్వయంగా కార్పొరేటర్లు చొరవ తీసుకొని మరి బాధితులను కేంద్రాలకు తరలిస్తున్నారు.

కేంద్రాల్లో తలదాచుకుంటున్న ముంపు బాధితుల ఏ ఇబ్బందులు రాకుండా నగరపాలక సంస్థ అధికారులు జాగ్రత్తపడుతున్నారు. సకాలంలో భోజనం, ఇతర సౌకర్యాలు కల్పిస్తున్నారు. ఇదే సమయంలో సహాయ కార్యక్రమాలను నీటి తొలగింపు కార్యక్రమాలను వేగిరమ్ చేశారు. పారిశుద్ధ్యంపై ప్రత్యేక దృష్టి సారిస్తున్నారు.

## పునరావాస కేంద్రాలు ఇవే:

1. శ్యాం గార్డెన్
2. అంబేడ్కర్ భవన్
3. రాంనగర్ కమ్యూనిటీ హాల్
4. BC Hostel & CPM Office
5. లలిత నగర్ కమ్యూనిటీ హాల్
6. రాజశ్రీ గార్డెన్
7. నాని గార్డెన్
8. గుడిసె బడి
9. JNS స్టేడియం
10. సంతోషిమాత గార్డెన్
11. తారా గార్డెన్

# అంటూ వ్యాదులు ప్రబలే అవకాశం ఉన్న దృష్ట్యా పారిశుద్ధ్య కార్యక్రమాలను వేగిరం చేయండి : కమిషనర్

వరంగల్ మహా నగరపాలక సంస్థ పరిధిలో గత వారం రోజులుగా ఎడతెరిపి లేకుండా కురుస్తున్న వర్షాలు తగ్గుముఖం పట్టినందున అంటువ్యాదులు, సీజనల్ వ్యాదులు ప్రభలకుండా పారిశుద్ధ్య కార్యక్రమాలను వేడిరామ్ చేయాలని నగర కమిషనర్ శ్రీ సర్ఫరాజ్ అహ్మద్ సానిటరి ఇన్ స్పెక్టర్ లను ఆదేశించారు.

సెప్టెంబర్ 26, 2016న సాయంత్రం వరంగల్ మహా నగరపాలక సంస్థ ప్రధాన కార్యాలయంలోని తన ఛాంబర్ లో పారిశుద్ధ్య కార్యక్రమాలు జరుగుతున్నా తీరును కమిషనర్ సానిటరి ఇన్ స్పెక్టర్ లతో సమీక్షించారు.

ఏ సందర్భంగా కమిషనర్ సర్ఫరాజ్ అహ్మద్ మాట్లాడుతూ భారీ వర్షాల వల్ల మురుగు కాలువల్లో పేరుకు పోయిన మెతను తొలగించి తరలించాలన్నారు. ఆపరిశుభ్రం ఏర్పడిన చోట బ్లిచింగ్ పొడిని చల్లాలన్నారు. త్రాగునీటి పైపు లైను, డ్రైయిన్ పైపులైను ఎక్కడైనా కాలిచినట్టు గుర్తిస్తే తమకు వెంటనే సమాచారం ఇవ్వాలని కమిషనర్ సానిటరి ఇన్ స్పెక్టర్ లకు సూచించారు. మెటా తొలగింపు, పారిశుద్ధ్య కార్యక్రమాల వేగవంతంకు అదనంగా పారిశ్య్వ కార్మికులు అవసరం వుంటే SSR రేటుకు లోబడి తాత్కాలిక ప్రతిపాదికన తీసుకొని బగరంలో పారిశుద్ధ్య మెయింటెన్ చేయాలన్నారు. కాంపాక్టర్స్ ను ఇక నుంచి రెండు విడతల వారీగా పనిచేసేలా చర్యలు చేపట్టాలని EE బాలమునిని కమిషనర్ ఫోన్ లో ఆదేశించారు. ఎలక్షన్ వార్డుల వారిగా అవసరానికి మించి పారిశుద్ధ్య కార్మికులు పనిచేస్తుంటే ఆ వివరాలను తనకు అందించాలని కమిషనర్ సానిటరి ఇన్ స్పెక్టర్లను ఆదేశించారు. క్షేత్రస్థాయిలో పారిశుద్ధ్యం పనులకు ఉద్దేశించిన వాహనాలు రాకపోతే ఆ విషయం తన

దృష్టికి తీసుకురావాలని కమిషనర్ సానిటరి ఇన్ స్పెక్టర్లను ఆదేశించారు. 42 విలీన గ్రామాల్లో హాజరు నమోదు ఇబ్బందులను దూరం చేసేందుకు గ్రామాల్లో బయోమెట్రిక్ హాజరు నమోదు యంత్రాంను సమకూర్చాలని డిప్యూటీ కమిషనర్లు ఇంద్రసేన రెడ్డి, సురేందర్ రావు లను ఆదేశించారు.

# 'గ్రేటర్ వరంగల్' లో దెబ్బతిన్న రోడ్డు మార్గాలను పరిశీలించిన ప్రత్యేక అధికారి అరవింద్ కుమార్

ఇటీవల గ్రేటర్ వరంగల్ పరిధిలో కురిసిన భారీ వర్షాలకు దెబ్బతిన్న ప్రధాన రోడ్డు మార్గాలను జిల్లా డిజాస్టర్ మేనేజ్ మెంట్ ప్రత్యేక అధికారి శ్రీ అరవింద్ కుమార్ సెప్టెంబర్ 26, 2016న క్షేత్రస్థాయిలో పరిశీలించారు.

మొదట సమ్మయ్య నగర్, ఆ తర్వాత అమరావతి నగర్, గోపాల్ పూర్ లలో గల 100 ఫిట్ల రోడ్డును శ్రీ అరవింద్ కుమార్, నగర కమిషనర్ శ్రీ సర్ఫరాజ్ అహ్మద్, జిల్లా సంయుక్త కలెక్టర్ శ్రీ ప్రశాంత్ జె పాటిల్ లతో కలిసి పరిశీలించారు. భారీ వర్షాలకు దెబ్బతిన్న నాళాలు, త్రాగునీటి పైపులు, ప్రధాన రోడ్డు మార్గం ఇరువైపుల ప్రాంతాలను పరిశీలించారు. అమరావతి నగర, గోపాల్ పూర్ లో భారీ స్థాయిలో కోతకు గురైన రోడ్డును పరిశీలించి, కారణాలను కమిషనర్ శ్రీ దర్ఫరాజ్ అహ్మద్ ను అడిగి తెలుసుకున్నారు, అమరావతి నగర్ లోని చెరువు కత్తాకు గండి పడడం వల్ల పెద్ద సంఖ్యలో నీరు రోడ్డు మార్గంకు కు ఒక్కసారిగా రావడంతో సమీప ప్రాంతాలు, కాలనీలు నీట మునిగాయన్నారు. ప్రధాన రోడ్డు మార్గం అంచుల వెంబడి కోతకు గుర్రైందని కమిషనర్ శ్రీ సర్ఫరాజ్ అహ్మద్ ప్రత్యేక అధికారికి తెలిపారు. రాకపోకలకు ఇబ్బంది కలగ కుండ వెంటనే తాత్కాలిక మరమత్తులు చేపట్టాలని కమిషన్ర్ R&B అధికారులకు ప్రత్యేక అధికారి సూచించారు. గ్రేటర్ వరంగల్ లో వర్షానికి దెబ్బతిన్న ప్రధాన అంతర్గత దొడ్లకు తక్షణమే మరమత్తులు చేపట్టాలని ఆదేశించారు. వాస్తవ ఆస్తి నష్టంను క్షేత్రస్థాయిలో పర్యటించి లెక్కించాలన్నారు. నగరలోని చెరువుల కట్టాలను బలోపేతం చేసే దిశగా చర్యలు చేపట్టాలన్నారు.

అంతకు ముందు డిజాస్టర్ మేనేజ్ మెంట్ ప్రత్యేక అధికారి శ్రీ అరవింద్ కుమార్ కలెక్టరేట్ సమావేశ హాల్ నందు గ్రేటర్ వరంగల్ నగరంతో పాటు జిల్లాలో వరద ప్రభావ ప్రాంతం పరిస్థితి, ఆస్తి, పంట నష్టం, అంటూ వ్యదుల నివారణకు చర్యలు, సహాయ కార్యక్రమాలపై లైనింగ్ ప్రభుత్వ శాఖ అధికారులతో సమీక్షా సమావేశాలు నిర్వహించారు. గ్రేటర్ లో వర్షాల వల్ల జరిగిన నష్టం సహాయ చర్యలను శ్రీ అరవింద్ కుమార్ కు అధికారులు వివరించారు.

# ఆక్రమణల అంతు తేల్చండి

- **నగరం ముంపు ఇక 'గతం' కావాలి**
- **ఎలాంటి ఒత్తిళ్లకు లొంగొద్దు**
- **క్రమ నిర్మాణాల తొలగింపుకు పాలక వర్గం వెన్ను దన్ను**
- **నిర్వాసితులయ్యే పేదలకు పునరావాసం కల్పించాలి, 2BHK కేటాయింపు**
- **సమావేశంలో తేల్చిచెప్పిన మేయర్ నన్నపునేని నరేందర్**

26-09-2016

గ్రేటర్ వరంగల్ లో ఇష్టరీతిన చెరువులు, నాళాలు ఆక్రమించి నిర్మాణాలు చేపట్టడం వల్లే ఇటీవల కురిసిన భారీ వర్షాలకు నగరం ఒక్కసారిగా ముంపుకు గురైందని మేయర్ శ్రీ నన్నపునేని నరేందర్ అన్నారు. గత పాలకుల ప్రణాళిక లేమి, అస్తవ్యస్త పాలన, అధికారుల అలసత్వానికి, అవినీతి జాడ్యంకు 'ముంపు' దర్పణం పట్టిందన్నారు. ఇక ముందు ఇలాంటి పరిస్థితి ఉత్పన్నం కాకూడదని మేయర్ స్పష్టం చేశారు. గ్రేటర్ లోని చెరువులు, నాళాలు, ఆక్రమణల అంతు తేల్చాలని మేయర్ నగర ప్రణాళిక అధికారులను ఆదేశించారు.

సెప్టెంబర్ 26, 2016న రాత్రి హన్మకొండ సర్క్యూట్ అతిథి గృహంలో మేయర్, కమిషనర్ సర్ఫరాజ్ అహ్మద్ తో కలిసి చెరువు, నళా ఆక్రమణలు, బఫర్ జోన్ లో నిర్మాణాలు తొలగింపుపై సమీక్షా సమావేశం నిర్వహించారు.

ఈ సందర్భంగా మేయర్ నన్నపునేని నరేందర్ మాట్లాడుతూ ఆక్రమణల తొలగింపులో పాలక వర్గం పూర్తి సహకారం ఉంటుందన్నారు. నగర సురక్షిత భవిష్యత్

దృష్ట్యా ఆక్రమణ దారులు ఎంత పెద్ద వారైనా, రాజకీయ అండదండలు ఉన్న వదిలిపెట్టకూడదన్నారు. నళాలపై అక్రమంగా నిర్మించిన వాణిజ్య సముదాయాలు, పాఠశాలలు, సహ పలు ఆక్రమణలున్నా నిర్దాక్షిణ్యంగా కూల్చివేయాలన్నారు. ఇది వరకే గుర్తించిన ఆక్రమణలని తొలగింపు వెంటనే ప్రారంభించాలన్నారు. ఇంకా గుర్తించిన వాటికి సంబంధించి ఇరిగేషన్, రెవెన్యూ, సర్వే & లాండ్ రికార్డ్ సహకారంతో కలిసి వరంగల్ మహా నగర పాలక సంస్థ అధికారులు క్షేత్రస్థాయిలో సర్వే నిర్వహించి ఆక్రమణలను నిగ్గు తేల్చాలన్నారు. ఇందుకు అవసరమైతే పోలీస్ సహాయం తీసుకోవాలన్నారు. వడ్డేపల్లి నుంచి గోపాల్ పురం వరకు నళా ఆక్రమణలను ఇప్పటికే సర్వే ద్వారా గుర్తించినందున ఆక్రమణలను వెంటనే తొలగించే ప్రక్రియకు శ్రీకారం చుట్టాలన్నారు. నగరంలో చెరువులు, నాళాలు, తుఫాను, డ్రైయిన్ లు, అంతర్గత మురుగు నీటి కాలువలను గుర్తించేందుకు సాంకేతికతను వినియోగించుకోవాలన్నారు. పూర్తి సమాచారంను కొంప్యూటికరించి ఆక్రమణలను కనిపెట్టాలన్నారు. వర్షపు నీరు సజావుగా ప్రవహించేందుకు వీలుగా కుచించుకు పోయిన నాళాలను తిరిగి పూర్వస్థితికి తేవాలన్నారు. ఇందుకోసం ప్రత్యేకంగా టీమ్ లను ఏర్పాటు చేయాలని(లైనింగ్ ప్రభుత్వ శాఖలతో) మేయర్ అధికారులను ఆదేశించారు. నగరం లో ఇప్పటికే శిథిలావస్థలో ఉన్న పలు భవనాలను కూల్చి వేయగా ప్రమాదకరంగా ఉన్న మిగిలిన భవనాలను కూల్చివేయాలన్నారు. వర్షాలు తగ్గు ముఖం పట్టినందుకు సహాయ కార్యక్రమాలు, పారిశుద్ధ్య కార్యక్రమాలు వేగిరమ్ చేయాలన్నారు. వీధి నిర్వహణలో అలసత్వం ప్రదర్శిస్తే ఎంతటి వారినైనా ఉపేక్షించేది లేదని మేయర్ స్పస్తమ్ చేశారు.

సమావేశంలో గ్రేటర్ లో చెరువులు, నాళాలు, ఆక్రమణలకు గురైన తీరును మ్యాపు ద్వారా కమిషనర్ సర్ఫరాజ్ అహ్మద్ మేయర్ కు వివరించారు.

ఈ సమవశంలో SE అబ్దుల్ రహమాన్, కుడా PO అజిత్ రెడ్డి, CP రాజేంద్ర ప్రసాద్ నాయక్, DC-2 ఇంధ్రసేన రెడ్డి, EE బాలముని తదితరులు పాల్గొన్నారు.

# చెరువు, నాలా ఆక్రమణలపై ఉక్కుపాదం

- కూల్చివేతకు రంగం సిద్దం చేసిన వరంగల్ మహా నగరపాలక సంస్థ
- ఇరిగేషన్, రెవెన్యూ, పోలీస్, టౌన్ ప్లానింగ్, సర్వే & లాండ్ రికార్డ్స్ తో సంయుక్తంగా కార్యాచరణ
- రేపటి నుంచి ఆక్రమణల తొలగింపు షురూ
- నాలా ఆక్రమణల గుర్తింపు, తొలగింపు పై లైనింగ్ ప్రభుత్వ శాఖలతో కమిషనర్ సర్ఫరాజ్ అహ్మద్ సమావేశం

"తెలంగాణ రాష్ట్రం లో కురిసిన భారీ వర్షాలకు నగరాలు, పట్టణాలు ముంపుకు గురవ్వడానికి ప్రధాన కారణం తుఫాను డ్రెయిన్స్, నాళాలు, మురుగు కాలువలు ఆక్రమణలకు గురవ్వడమే ప్రధాన కారణం. వాటి అంతు చూడాల్సిన సమయం ఆసన్నమైంది. వెంటనే కార్యచరణకు దిగండి గతంలో మాదిరి ఆక్రమణ కూల్చివేత అనగానే పేదోడి గుడిసెలు, ఇళ్లను తొలగించి ప్రక్రియ పూర్తి చేసామంటే కుదరదు. పెద్దోడి భవనాలు, వాణిజ్య సముదాయాలపై మొదటి దృష్టి సారించి కూల్చి వేయండి, పేద వల్ల ఇళ్లను తొలగించే ముందు వారికి రెండు పడక గదుల ఇళ్లను ఇస్తామని హామీ ఇవ్వండి. పునరావాసం కల్పించండి. అప్పుడే వారి ఇళ్లను నిర్మాణాలను కూల్చివేయండి".

ఇది ఈ నెల 24వ తేదీన రాష్ట్రంలోని కమిషనర్లతో హైదరాబాద్ నుండి వీడియో కాన్ఫరెన్స్ ద్వారా మంత్రి కేటిఆర్ నిర్వహించిన సమీక్షా సంవేశంలో అన్న మాటలు.

రాష్ట్ర పురా పాలక శాఖ మంత్రి శ్రీ కేటిఆర్ ఆదేశాల మేరకు గ్రేటర్ వరంగల్ లోని ఆక్రమణలను కూల్చివేసేందుకు వరంగల్ మహా నగరపాలక సంస్థ నడుంబిగించింది.

ఇందులో భాగంగానే సెప్టెంబర్ 27, 2016న కమిషనర్ సర్ఫరాజ్ అహ్మద్ వరంగల్ మహా నగరపాలక సంస్థ లోని తన చాంభర్ లో నాళాలు, చెరువు, ఆక్రమణలను నిగ్గుతేల్చేందుకు, ఇప్పటికే గుర్తించిన ఆక్రమణలను కూల్చి వేసేందుకు చేపట్టిన చర్యలపై రెవెన్యూ, ఇరిగేషన్, సర్వే & లాండ్ రికార్డ్ ని నగర ప్రణాళిక అధికారులతో కీలక సమావేశం నిర్వహించారు. నగరంకు సంబందించిన నాలాతో కూడిన మ్యాపును ముందుంచుకొని చేపట్టాల్సిన కార్యాచరణ ప్రణాలికపై రెండున్నర గంటలకు పైగా సుధీర్ఘంగా చర్చించారు.  కూల్చివేతలకు అనుసరించాల్సిన వ్యూహంపై కసరత్తు చేశారు. రాష్ట్ర పురా పాలక శాఖ మంత్రి ఆదేశించిన మేరకు మొదట ధనవంతుల ఆక్రమణలను, వాణిజ్య సముదాయాలు, పాఠశాల అక్రమణలపై దృష్టి సారించాలని నిర్దారించరు. జిల్లా కలెక్టర్, పోలీస్ అధికారుల సహాయంను సైతం తీసుకోవాలని సమావేశంలో నిర్ణయానికి వచ్చింది.

రేపటి (సెప్టెంబర్ 28, 2016) నుండి కార్యాచరణను ప్రారంభించాలని కమిషనర్ అధికారులను ఆదేశించారు. నాళాలు, చెరువులు వాస్తవ విస్తీర్ణం, బఫర్ జోన్ ఆక్రమణలు గుర్తించి వాటిని తొలగించాలని కమిషనర్ అధికారులకు ఆదేశించారు.

ఈ సమావేశంలో అదనపు కమిషనర్ షాహిద్ మసూద్, RDO వెంకట మాధవ రావు, ఇరిగేషన్ DEE కిరాంకుమార్, AE పూర్ణచందర్ రావు, కుడా PO అజిత్ రెడ్డి, CP రాజేంద్ర ప్రసాద్ నాయక్, GIS నిపుణులు ఎస్.శ్రీనివాస్, ACP లు తదితరులు పాల్గొన్నారు.

# నేడు పైలెట్ ప్రాజెక్ట్ గా వడ్డేపల్లి, భద్రకాళి నాళాలపై ఉన్న ఆక్రమణల తొలగింపు : కమిషనర్

ఇటీవల కురిసిన భారీ వర్షాలకు గ్రేటర్ వరంగల్ నగరం ముంపుకు గుర్తై ప్రజలు తీవ్ర ఇబ్బందుల పాలైన దృష్ట్యా ఇక ముందు ఇలాంటి పరిస్థితి తలెత్తకుండా చెరువులు, నాళాలపై ఉన్న ఆక్రమణలను తొలగించాల్సిందిగా నగరపాలక అధికారులకు రాష్ట్ర ప్రభుత్వం స్పష్టమైన ఆదేశాలను జారీచేసిన విషయం విదితమే.

దీంతో రంగంలోకి దిగిన కమిషనర్ సర్ఫరాజ్ అహ్మద్ నేతృత్వంలో నగరపాలక అధికారులు, లైనింగ్ ప్రభుత్వ శాఖలు ఆక్రమణల అంతు తెల్చేందుకు సిద్ధం అయ్యారు.

అందులో భాగంగానే బుధవారం ఉదయం 9 గంటలకు ఇప్పటికే గుర్తించిన వడ్డేపల్లి, భద్రకాళి నాళాలపై ఉన్న ఆక్రమణలను తొలగించనున్నట్లు కమిషన్ సర్ఫరాజ్ అహ్మద్ సెప్టెంబర్ 27, 2016న రాత్రి ఒక ప్రకట జారీ చేశారు. ఈ రెండు నాళాలతో పాటు గ్రేటర్ వరంగల్ పరిధిలో ఉన్న ఏడు చెరువులు భద్రకాళి చెరువు, బంధం చెరువు, చిన్న వడ్డేపల్లి చెరువు, కొత్త చెరువు మట్టేవాడ, రంగా సముద్రం ఉర్సు, వడ్డేపల్లి, కొత్త చెరువు శాయంపేట లలో FTL (ఫిక్స్డ్ ట్యాంక్ లెవెల్), భాఫర్ జోన్ లోపల వున్న అక్రమ నిర్మాణాలను కూల్చవేయనున్నట్లు కమిషనర్ సర్ఫరాజ్ అహ్మద్ తెలిపారు. నగర ప్రజలు ఇందుకు పూర్తి సహకారం అందించాలని కమిషనర్ విజ్ఞప్తి చేశారు.

# నగరంలోని 40, 45 డివిజన్ లోని ముంపు ప్రాంతాలను, నాళా ఆక్రమణలను పరిశీలించిన మేయర్, శాసనసభ్యులు

గ్రేటర్ వరంగల్ పరిధిలోని 40, 45 డివిజన్లలోని ముంపు ప్రదేశాలను, నాళా ఆక్రమణలను మేయర్ నన్నపునేని నరేందర్, శాసనసభ్యులు దాస్యం వినయ్ భాస్కర్లు సెప్టెంబర్ 27, 2016న పరిశీలించారు.

మొదట 40వ డివిజన్ లోని రామ్ నగర్, నయింనగర్, కిషన్ పుర కాలనిలను మేయర్, వరంగల్ పశ్చిమ శాసనసభ్యులు పరిశీలించారు. అనంతరం 45వ డివిజన్ లోని రాజాజీ నగర్ కాలనీ సందర్శించారు. ముంపు ప్రదేశాలను పరిశీలించారు. వర్షాలకు కూలిన రాజాజి నగర బ్రిడ్జిని పరిశీలించారు. స్థానికులతో మాట్లాడారు. నాళా అక్రమణలను క్షేత్రస్థాయిలో పరిశీలించారు. 100 అడుగుల నాళా 10 అడుగులు, 30 అడుగులకు కుదించుకు పోవడం వారిరువురి దృష్టికి వచ్చింది. నాళాను ఆక్రమించిన నిర్మాణాలను గుర్తించారు.

ఈ సందర్భంగా మేయర్, శాసనసభ్యులు మాట్లాడుతూ నగర ప్రజల సహకారంతో నాళా, చెరువు ఆక్రమణలను తొలగిస్తామన్నారు. ఆక్రమణలను తొలగిస్తేనే భవిష్యత్తులో ఇలాంటి ముంపు ఘటనలు పునరావృతం కావని అన్నారు.

పరిశీలనలో  మేయర్, శాసనసభ్యుల వెంట స్థానిక కార్పొరేటర్లు మిర్యాల్ కార్ దేవేందర్, స్వాతి, EE లింగమూర్తిలు ఉన్నారు.

## సానిటేషన్ పనులు సక్రమంగా జరగకపోతే సానిటరి ఇన్ స్పెక్టర్లను బాధ్యులను చేస్తాం : మేయర్

- పారిశుద్ధ్య వివరాలను సమీకృతం చేసేందుకు సానిటేషన్ సెల్ త్వరలో ఏర్పాటు
- స్వచ్ఛ సర్వేక్షణలో ముందంజలో నిలవాలి.

క్షేత్రస్థాయిలో పారిశుద్ధ్యం సక్రమంగా జరిగేలా చూడాల్సిన బాధ్యత పారిశుద్ధ్య పర్యవేక్షకులదేనని మేయర్ నన్నపునేని నరేందర్ స్పష్టం చేశారు. సానిటేషన్ సక్రమంగా జరగనట్లయితే సానిటరీ ఇన్ స్పెక్టర్లనే బాధ్యులను చేసి శాఖ పరమైన చర్యలు తీసుకుంటామని మేయర్ తెలిపారు.

సెప్టెంబర్ 27, 2016న సాయంత్రం వరంగల్ మహా నగరపాలక సంస్థ లోని తన చాంభర్ లో నగరంలో పారిశుద్ధ్యంపై సానిటరి ఇన్ స్పెక్టర్లతో మేయర్ సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా మేయర్ మతడుతూ వర్షాలు ఘ్గ ముఖం పట్టినందున అంటూ వ్యాదులు ప్రబలకుండా చూసేందుకు క్షేత్రస్థాయిలో పారిశుద్ధ్య కార్యక్రమాలను వేడిరామ్ చేయాలని మేయర్ ఆదేశించారు. పారిశుద్ధ్య కార్యక్రమాల పర్యవేక్షణను చాలా మంది జావానులు గాలికి వదిలేశారని మేయర్ అన్నారు. సానిటరి ఇన్ స్పెక్టర్ ఆజామాయిషీ లేకపోవడమే దీనికి కారణం అన్నారు. పారిశుద్ధ్య కార్మికులు, జావాన్లపై పూర్తి ప్రవేక్షన బాధ్యత సానిటరి ఇన్ స్పెక్టర్లదే అన్నారు. సక్రమంగా పనిచేయని వారి వివరాలను రాతపూర్వకంగా తమ దృష్టికి తీసుకు రావాలన్నారు. సానిటరి ఇన్ స్పెక్టర్ల పని తీరును తాను ఎప్పటికప్పుడు తెలుసుకుంటున్నని మేయర్ అన్నారు. ఏవరెవరు ఏం ఏం పనులు చేస్తున్నారో తన వద్ద సమాచారం ఉందని, ఏ సానిటరి ఇన్ స్పెక్టర్ల పరిధిలో బినామీ

వర్కర్లు పని చేస్తున్నారో ఆ వివరాలు తన వద్ద ఉన్నాయన్నారు. ఇకనైనా పనితీరు మార్చుకోకుంటే వేటు తప్పదని మేయర్ హెచ్చరించారు. పారిశుద్ధ్య కార్యక్రమాలను క్షేత్రస్థాయిలో ప్రభావవంతంగా నిర్వహించి 2017 లో నివహించే స్వచ్ఛ సర్వేక్షన్ సర్వేలో నగరంను గతంలో కంటే మెరుగైన స్థానంలో నిలపలన్నారు. అదే విధంగా సానిటరి ఇన్ స్పెక్టర్ల అవసరమైన పరికరాలు, యంత్రాలను తాను సమకూర్చుతానన్నారు. యంత్రాలకు మరమత్తులు చేపిస్తామన్నారు. పారిశుద్ధ్య వివరాలను సమీకృతం చేసేందుకు వరంగల్ మహా నగరపాలక సంస్థ లో ముగ్గురి సిబ్బందిచే సానిటేషన్ సెల్ ను అతి త్వరలో తెరుస్తామన్నారు. దీనిని సానిటరి ఇన్ స్పెక్టర్లు సద్వినియోగం చేసుకోవాలన్నారు. మొత్తం జావనులు 60 మందిలో 40 శాతం మంది సరిగా విధులు నిర్వర్తించడం లేదని సానిటరి ఇన్ స్పెక్టర్లు తెలుపడంతో వారి స్థానంలో యువకులను కొత్తగా ఎంపిక చేస్తామన్నారు. మడికొండ డంపింగ్ యార్డులో అస్తవ్యస్త పరిస్థితులు చక్క దిద్దాలని మేయర్ DC ఇంద్రసేనారెడ్డి కి సూచించారు.

## నగర ప్రజల శ్రేయస్సును దృష్టిలో పెట్టుకొనే.... నాలా ఆక్రమణల కూల్చివేత

- సిఎం, మంత్రి శ్రీ కేటిఆర్ ఆదేశాలు మాకు శిరోధార్యం
- ప్రజల ఇక్కట్లను దూరం చేసేందుకు కఠిన నిర్ణయాలు తప్పవు
- దశల వారీగా కబ్జాదారుల కబంధ హస్తాల నుంచి అన్నీ నాళాలకు విముక్తి కల్పిస్తాం.
- పెద్దల ఆక్రమణల తొలగింపు ప్రత్యేక దృష్టి
- పేదల గృహాలను తొలగించక తప్పని పరిస్థితుల్లో ప్రత్యామ్నాయ ఏర్పాట్లు కల్పిస్తాం
- 2BHK లో నిర్వాసితులయ్యే పేదలకు ప్రాధాన్యం
- ఆక్రమణల కూల్చివేతలో పైరవిలకు ఏమాత్రం ఆస్కారం లేదు
- ఎప్పటి కంటే రెండితలు వర్షం కురిశినా నగరం ముంపుకు గురికావద్దన్నదే మా ధేయం
- మేయర్ నన్నపునేని నరేందర్

28-09-2016

భవిష్యత్తులో గ్రేటర్ వరంగల్ లో ఎంత పెద్ద వర్షం కురిసిన నగరం ముంపుకు గురికావద్దన్న ఉద్దేశంతో ప్రజా శ్రేయస్సును దృష్టిలో పెట్టుకొని రాష్ట్ర సిఎం చంద్రశేఖర్ రావు, రాష్ట్ర పురపాలక శాఖ మంత్రి కేటిఆర్ మార్గనిర్దేశనం మేరకు అక్రమణలకు గురి అయిన

నాళాలు, చెరువులను కబ్జాదారుల కబంధహస్తాల నుంచి విముక్తి కల్పిస్తున్నామని మేయర్ నన్నపునేని నరేందర్ స్పష్టం చేశారు.

సెప్టెంబర్ 28, 2016న నగరపాలక అధికారులు పైలెట్ ప్రాజెక్టు వడ్డేపల్లి నాళాపై ఉన్న ఆక్రమణ తొలగింపును నయింనగర్ పెద్ద మోరీ బ్రిడ్జ్ నుంచి శ్రీకారం చుట్టారు. మొదట నాళాకు ఇరువైపుల ఉన్న ఆక్రమణలు వాగ్దేవి ఉన్నత పాఠశాల(నాళాను ఆక్రమించుకొని నిర్మాణం చేపట్టిన) ప్రహరిని JCB తో కూల్చివేశారు. ఆక్రమణల తొలగింపు, కూల్చివేతలను నగర మేయర్ నన్నపునేని నరేందర్ దగ్గరుండి పరిశీలించారు.

ఈ సందర్భంగా మేయర్ నన్నపునేని నరేందర్ మాట్లాడుతూ కేసిఆర్ నాయకత్వంలో 14 సంవత్సరాల సుధీర్ఘపోరాటం చేసి తెలంగాణ రాష్ట్రం సాధించుకున్నామన్నారు.ఉద్యమ నేత కేసిఆర్ రే రాష్ట్ర ముఖ్యమంత్రి కావడం మన అందరి అదృష్టం అన్నారు. ఉద్యమ స్ఫూర్తితో రాష్ట్రంను బంగారు తెలంగాణ చేయాలన్న సంకల్పంతో సిఎం కేసిఆర్ ముందుకు సాగుతున్నారన్నారు. ఇటీవల కురిసిన భారీ వర్షాలకు గ్రేటర్ వరంగల్ ముంపుకు గురవ్వడంపై ముఖ్యమంత్రి, మంత్రి కేటిఆర్ వెంటనే స్పందించి ఆక్రమణలను నిగ్గుతేల్చాల్సిందిగా ఆదేశించారన్నారు. వారి ఆదేశానుసారం గ్రేటర్ పరిధిలో నాళా ఆక్రమణలు, చెరువు FTL, బఫర్ జోన్ ఆక్రమణలు పూర్తి వివరాలు C&DMA కు నివేదించమన్నారు. సదరు నివేధిక ఆధారంగానే ఇప్పటికీ వడ్డేపల్లి నాళా, భద్రకాళి నాళాతోపాటు గుర్తించిన ఏడు చెరువులలో ఆక్రమణలు తొలగిస్తున్నామన్నారు. తాజాగా గుర్తించిన ఆక్రమణలకు సంబంధించి కబ్జాదారులకు నోటీసులు జారీ చేశామన్నారు. కొన్ని రోజుల్లోనే దశల వారీగా ఆక్రమణలను కూల్చివేస్తామన్నారు. కూల్చివేతలో ఎలాంటి పైరవిలకు తావు లేదన్నారు. గతంలో మాదిరి కాకుండా ఆక్రమణల కూల్చివేతలో పెద్ద వాళ్ళ ఆక్రమణల నిర్మాణాలు, వాణిజ్య సముదాయాలను ముందు టార్గెట్ చేస్తున్నామన్నారు.

వీరు నిర్మాణాల కూల్చివేత అనంతరమే ఇతర నిర్మాణాల జోలికి వెళ్తామన్నారు. పెద వాళ్ళ ఇళ్ళు కూల్చివేయడం తప్పని సరి అయితే వారికి ప్రత్యామ్నాయ మార్గాలను చూపుతామని మేయర్ అన్నారు. రెండు పడక గదుల ఇళ్ల నిర్మానంల కేటాయింపు పేదలకు జరుపుతామన్నారు. గొప్ప నగరం, విశ్వనగరం, సురక్షిత, భద్రమైన నగరంగా తీర్చిదిద్దడంలో ఆక్రమణల తొలగింపు ఒక భాగం అన్నారు.

## 44 సెంటి మీటర్ల వర్షం కురిసిన నగరం ముంపు ప్రమాదం ఉండొద్దు:

ఇటీవల 22 సెంటి మీటర్ల వర్షం కురిస్తేనే గ్రేటర్ వరంగల్ ముంపుకు గురైందని మేయర్ అన్నారు. ప్రజలు తీవ్ర ఇక్కట్లకు గురైయ్యారని మేయర్ నన్నపునేని నరేందర్ ఆవేదన వ్యక్తం చేశారు. పలు చోట్ల ఆస్తి నస్తమ్ జరిగిందన్నారు. నగరం లో చెరువులు, నాళాలు ఆక్రమణలకు గురవ్వడమే దీనికి కారణం అన్నారు. ఇలాంటి పరిస్తితి భవిష్యత్తులో ఉండదన్న ఉద్దేశ్యంతో 44 సెంటి మీటర్ల వర్షం కురిసిన నగరం ముంపు బారిన పడవద్దు అన్న ఉద్దేశ్యంతో ఆక్రమణల తొలగింపుకు శ్రీకారం చుట్టమన్నారు. ప్రజలు ఈ ఆపరేషన్ కు పూర్తి సహకారం అందించి ప్రభుత్వానికి మేయర్ విజ్ఞప్తి చేశారు. ఆక్రమణల తొలగింపులో CP రాజేంద్ర ప్రసాద్ నాయక్, SE అబ్దుల్ రహమాన్, EE లింగమూర్తి, ACP శైలజ, DCP గణపతి తదితరులు పాల్గొన్నారు.

## వరంగల్ మహా నగరపాలక సంస్థ ఆవరణలో షి టాయిలెట్స్ కు శంకుస్థాపన చేసిన మేయర్ నన్నపునేని నరేందర్

- **అక్టోబర్ 2, 2017 నాటికి గ్రేటర్ ను బహిరంగ, మాలా మూత్ర విసర్జన లేని నగరంగా తీర్చిదిద్దుతాం.**

హైదరబాద్ కు చెందిన ఇండస్ కంపేనీ, వరంగల్ మహా నగరపాలక సంస్థ సంయుక్త ఆధ్వర్యంలో రూ.10లక్షల అంచాన వ్యయంతో వరంగల్ మహా నగరపాలక సంస్థ ప్రధాన కార్యలయం ఆవరణలో నిర్మించునున్న రెండు షిట్స్ (2 seats) షి టాయిలెట్స్ కు నగర మేయర్ నన్నపూనేని నరేందర్ సెప్టెంబర్ 28, 2016న రాత్రి భూమి పూజ నిర్వహించారు.

ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నగరంలో కమ్యూనిటీ మరుగుదొడ్లు ఉన్న, ప్రత్యేకంగా మహిళల కోసం మరుగుదొడ్లు లేకపోవడం వల్ల మహిళలు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని మేయర్ అన్నారు. అలాంటి ఇబ్బందికర పరిస్థితులను దూరం చేసేందుకై గ్రేటర్ కార్యాలయంలో 'షి టాయిలెట్స్' నిర్మానంకు శ్రీకారం చుట్టమన్నారు. డిమాండ్ మేరకు నగరంలోని ముఖ్య ప్రాంతాలు, ప్రదేశాల్లో షి టాయిలెట్స్ నిర్మాణాలను చేపడుతామని మేయర్ అన్నారు. గ్రేటర్ వరంగల్ నగరంను పారిశుద్ధ్యంలో నెం.1 గా తీర్చిదిద్దెందుకు అహర్నిశలు శ్రమిస్తున్నామని మేయర్ అన్నారు. ప్రజా భాగస్వామ్యంతో అక్టోబర్ 2, 2017 నాటికి నగరంను బహిరంగ మాలా మూత్ర విసర్జన లేని నగరంగా తీర్చిదిద్దుతామన్నారు. తద్వారా ఆరోగ్యకర సమాజంకు తమ వంతు సహకారం అందిస్తామన్నారు.

కాగా ఈ షి టాయిలెట్స్ రూపకల్పన కు బిల్ మిలిన్ గేట్స్ ఫౌండేషన్, ASCI సాంకేతిక సహకారం అండిచనుంది.

ఈ కార్యక్రమంలో డిప్యూటీ మేయర్ ఖాజా సిరాజుద్దీన్, కార్పొరేటర్లు వద్దిరాజు గణేశ్, కె.కవిత, నాగమళ్ళ ఝాన్సి, మిర్యాల్ కర్ దేవేందర్, వీర భిక్షపతి, అదనపు కమిషనర్ షాహిద్ మసూద్, బిల్ మిలిందా గేట్స్ పౌడేషన్ డైరెక్టర్ బ్రెన్ అర్బోగస్ట్, ఇండస్ కంపెనీ CEO KV రాజశేకర్, బృంద సభ్యులు, ఏఎస్‌సిఐ ప్రతినిధులు చారి, రాజ్ మోహన్ తదితరులు పాల్గొన్నారు.

# వడ్డేపల్లి నాలాపై 18 ఆక్రమణల గుర్తింపు

- 13 కూల్చివేత
- నేడు కొనసాగనున్న ఆక్రమణల తొలగింపు
- సిటి ప్లానర్ రాజేంద్ర ప్రసాద్ నాయక్

నగరంలోని వడ్డేపల్లి నాలాపై నయింనగర్ పెట్రోల్ బంక్ నుంచి చైతన్య కాలేజీ వరకు మొత్తం 18 ఆక్రమ నిర్మాణాలు ఉన్నట్లు తాము గుర్తించామని CP రాజేంద్ర ప్రసాద్ నాయక్ తెలిపారు.

అక్రమ నిర్మాణాల్లో చాలా వరకు ప్రహరీ గోడలు, మరుగుదొడ్లు, స్నానపు గదులు, పశువుల దొడ్ల వంటి నిర్మాణాలు ఉన్నాయని CP తెలిపారు.

సెప్టెంబర్ 28, 2016న మొదటి రోజు నాలాను ఆక్రమించుకుని ఉన్న 13 అక్రమ నిర్మాణాలను కూల్చివేశామన్నారు. మిగిలిన అక్రమ నిర్మాణాలను ఈ నెల 29(గురువారం)న కూల్చివేస్తామని CP తెలిపారు.

వచ్చే నెల 3వ తేదీ నుంచి రెండో విడత అక్రమ నిర్మాణాల కూల్చివేతను తిరిగి కొనసాగిస్తామన్నారు. అదే విధంగా గ్రేటర్ వరంగల్ పరిధిలోని చెరువులు, నాలాలు ఆక్రమాల గుర్తింపుకై ఇరిగేషన్, రెవెన్యూ, సర్వే అండ్ ల్యాండ్ రికార్డ్స్ విభాగాల సహకారంతో సంయుక్త సర్వేను చేపడుతున్నామని CP తెలిపారు. దశల వారిగా అక్రమ నిర్మాణాలను కూల్చివేసి భవిష్యత్తులో నగరం ముంపు కాకుండా చూస్తామన్నారు.

# ప్రభుత్వ ఆదేశాలు మాకు శిరోధార్యం

- అక్రమ నిర్మాణాలన్నింటిని కూల్చివేస్తాం
- వరద ప్రవాహంకు ప్రతి బంధకాలు లేకుండా చేస్తాం
- కబ్జాదారులు ఎంతటి వారైనా ఉపేక్షించేది లేదు
- తేల్చిచెప్పిన నగర కమిషనర్ సర్ఫరాజ్ అహ్మద్

గ్రేటర్ వరంగల్ నగరంలోని నాళాలు, చెరువు పరిధిలోని ఆక్రమణల కూల్చివేతలో ఎవ్వరికీ ఏలాంటి మినహాయింపు ఉండబోదని కమిషనర్ సర్ఫరాజ్ అహ్మద్ స్పష్టం చేశారు. ఆక్రమణల కూల్చివేతకు సంబంధించి రాష్ట్ర ప్రభుత్వ ఆదేశాలే తమకు శిరోధార్యం అని తేల్చిచెప్పారు.

సెప్టెంబర్ 29, 2016న రెండో రోజు నాళాలపై ఆక్రమణ నిర్మాణాల కూల్చివేతను చేపట్టారు. మొదటి రోజు వడ్డేపల్లి నాలాపై ఇప్పటికే గుర్తించి, నోటీసులు జారీ చేసిన ఆక్రమణ నిర్మాణాలతో కూల్చివేతతో పాటు, భద్రకాళి నాలాపై ఉన్న అక్రమ నిర్మాణాల కూల్చివేతను సెప్టెంబర్ 29, 2016న నగర పాలక అధికారులు ప్రారంభించారు.

కమిషనర్ సర్ఫరాజ్ అహ్మద్ మొదట హంటర్ రోడ్డులోని NTR నగర లో భద్రకాళి నాలాను ఆక్రమించి సుమారు రెండు ఏకరాల స్థలంలో నిర్మించిన రెడ్ మిక్స్ కంకర మిక్సింగ్ యూనిట్ ప్రహరీ గోడ కూల్చివేతను దగ్గరుండి పరిశీలించారు. సదరు యూనిట్ ప్రతినిధులు సంబంధిత స్థలంను తాము అధికారికంగా కొనుగోలు చేశామని, ఇక్కడ నిర్మాణం చేపట్టిన ప్రహరీ, మిక్సింగ్ యూనిట్ తాత్కాలిక ప్రాతిపాదికనే ఏర్పాటు చేశామని కమిషనర్ దృష్టికి తీసుకువచ్చారు. పైగా బట్టల బజార్ ROB కి కంకర మిక్సింగ్ ను సరఫరా చేస్తున్నామని

యూనిట్ నిర్వాహకులు కమిషనర్ కు తెలిపారు. కూల్చివేతపై వారు ఇచ్చిన వివరణ విన్న కమిషనర్, యూనిట్ నాలాను ఆక్రమించి ఉందని వారికి తెలిపారు. భద్రకాళి చెరువు FTL లోపల నిరామాలు చేపట్టారని దీనివల్ల నీటి ప్రవాహంకు సక్రమంగా జరగక NTR నగర్, పరిసర కాలనీలు నీట మునిగి ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొన్నారని కమిషనర్ తెలిపారు. ఇలాంటి పరిస్థితి మునుముందు జరగకూడదన్న ఉద్దేశ్యంతోనే అక్రమ నిర్మాణాలను కూల్చి వేస్తున్నట్లు తెలిపారు. కూల్చివేతకు 15 రోజుల గడువు ఇవ్వాలన్న యూనిట్ నిర్వాహకులు అభ్యర్థనను కమిషనర్ తోసిపుచ్చారు. యూనిట్ లో విలుపైన యంత్రాలు, యంత్ర పరికారాలను ఒక రోజు వ్యవధిలో తరలించాలని అన్నారు. లేదంటే యంత్ర పరికారాలతో సహ అన్నింటిని నేలమట్టం చేస్తామని హెచ్చరించారు. యూనిట్ ఉన్న సుమారు 2 ఏకరాల స్థలంలో ప్రహరిని పూర్తిగా కాల్చివేయాలని ఆ రిపోర్టును తనకు నివేదించాలని ACP రవిని ఆదేశించారు.

అనంతతరం కమిషనర్ నయింనగర్ పెద్దమోరీ బ్రిడ్జి వద్ద రెండో రోజు కొనసాగుతున్న అక్రమ నిర్మాణాల కూల్చివేత, మోరీ వెడల్పు కార్యక్రమాను పరిశీలించారు. నాలా సరిహద్దు వరకు మట్టిని తొలగించాలన్నారు. అక్రమ నిర్మాణాలు నిర్ధాక్షిణంగా కూల్చివేయాలని CP రాజేంద్ర ప్రసాద్ నాయక్ ను ఆదేశించారు. ఈ సందర్భంగా పలువురు స్థానికులు పెద్ద మోరీ బ్రిడ్జ్ ఎగువ భాగంలో సైతం ఇష్టరీతిన అక్రమ నిర్మాణాలు వెలిశాయని అన్నారు. ఆ విషయంపై నగరపాలక సంస్థకు నగర ప్రణాళిక అధికారులకు ఎన్నిసార్లు మొర పెట్టుకున్న ఫలితం లేదని వాపోయారు. స్పందించిన కమిషనర్ బ్రిడ్జ్ ఎగువ భాగంను పరిశీలించారు. నాలా వెడల్పుకు చర్యలు చేపట్టాలని CP ని ఆదేశించారు.

అనంతతరం కమిషనర్ వడ్డేపల్లి నాలాపై (చైతన్య డిగ్రీ అండ్ పిజి కళాశాల వద్ద) అక్రమ నిర్మాణాల కూల్చివేతను పరిశీలించారు. ఇక్కడ నిర్మాణంలో ఉన్న పలు భవనాలకు

అనుమతులు ఉన్నాయో లేదా పెరిశీలినాచాలన్నారు. నాలాను అనుకోని ఉన్న నిర్మాణాలను కూల్చివేయాలన్నారు. నాలా ఇరుపైపుల ఉన్న భవనాలకు అనుమతులు ఉన్నాయో లేదా పరిశీలించాలని ACP శ్యాంకుమార్ ను ఆదేశించారు. లేదంటే UC నోత్ లను సర్వ్ చేసి నిర్మాణాలను కూల్చివేయాలన్నారు. చైతన్య కళాశాలను అనుకోని ప్రవహిస్తున్న నాలా సరిహద్దులను నూర్తించి అక్రమణలను తొలగించాలని ACP శైలజ కు చూచించారు.

ఆక్రమ నిర్మాణాల కూల్చివేతకు ప్రభుత్వం స్పస్తమైన ఆదేశాలిచినందున అధికారులు ఎవ్వరికీ భయపడవలసిన అవసరం లేదన్నారు. కబ్జాదారుల చెరలో ఉన్న నాళాలను విడిపించి ప్రవాహం సజావుగా చూడాల్సిన బాధ్యత టౌన్ ప్లానింగ్ అధికారులపై ఉందన్నారు. ఆక్రమణల కూల్చివేత పరిశీలనలో కమిషనర్ వెంట CP రాజేంద్ర ప్రసాద్ నాయక్ ఉన్నారు.

## ఆక్రమణల అంతు తేల్చేదాక వదలద్దు : మేయర్

- ఏ ఒక్క అక్రమ నిర్మాణం నాళాలు, చేరువులపై కనిపించవద్దు
- పేదల ఇళ్ల నిర్మాణాలను తొలగించే వారి పునరావాసం కల్పించాలి
- మేయర్ నన్నపునేని నరేందర్

గ్రేటర్ వరంగల్ నగరంలో నాళాలు, చెరువులపై ఉన్న అక్రమ నిర్మాణాలను నేలమట్టం చేసి గ్రేటర్ ను ముంపు రహిత నగరంగా తీర్చిదిద్దాలని మేయర్ నన్నపునేని నరేందర్ సిటి ప్లానింగ్ అధికారులకు సూచించారు. నగర ప్రజల శ్రేయస్సు దృష్ట్యా ఆక్రమణల కూల్చివేత అనివార్యం అని మేయర్ స్పష్టం చేశారు.

సెప్టెంబర్ 29, 2016న మేయర్ నన్నపునేని నరేందర్ భీమారంలోని శ్యామల చెరువు ఆక్రమణలను పరిశీలించారు. అనంతరం నయింనగర్ పెద్దమొరీ బ్రిడ్జ్ వద్ద చైతన్య డిగ్రీ కాలేజ్ వద్ద రెండవ రోజు కొనసాగుతున్న అక్రమ నిర్మాణాల కూల్చివేత, నాలా వెడల్పు కై మట్టి తొలగింపును పరిశీలించారు.

ఈ సందర్భంగా మేయర్ నన్నపునేని నరేందర్ మాట్లాడుతూ ఇటీవల నగరం లో కురిసిన భారీ వర్షాలకు నగరంలో లోతట్టు ప్రాంతాలు జలమయం అయ్యాయన్నారు. ముంపు భరిణ పడ్డ ప్రజలు, కాలనీ వాసులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొన్నారు. నాలాను చాలా వరకు ఆక్రమించి నిర్మాణాలు ఉశ్చరీతిన చేపట్టడం వల్ల నాళాలు కుదించుకు పోయి వరద ప్రవాహంకు ప్రతి బంధకంగా మారాయని తెలిపారు. గ్రేటర్ వరంగల్ పరిస్థితిని గమనించి వరదలకు గల కారణాలను తాము పంపిన రిపోర్ట్ ఆధారంగా కేసిఆర్, కేటిఆర్ లు ఇక ముందు చారిత్రక నగరం ముంపు భారీన పడకుండా వుండాలంటే ఆక్రమణల తొలగింపు తప్పనిసరి అని భావించి ఆ దిశగా చేర్యాలు తీసుకోవలసిందిగా తమకు దిశ నిర్దేశం

చేశారన్నారు. వారి ఆదేశానుసారం అక్రమ నిర్మాణాలను కూల్చివేస్తున్నమన్నారు. ప్రజా సంక్షేమం, శ్రేయస్సు దృష్ట్యా చేపడుతున్న అక్రమ నిర్మాణాల కూల్చివేతకు ప్రజలు సహకరించి ప్రభుత్వానికి పూర్తి మద్దతు తెలపాలన్నారు. ఆపరేషన్ నాలా విజయవంతంకు ప్రతి ఒక్కరూ భాగస్వామ్యం కావాలని మేయర్ పిలుపునిచ్చారు.

# మేయర్ నన్నపూనేని నరేందర్ సన్మానించిన హైదరబాద్ మహా నగర పాలక సంస్థ కార్పొరేటర్లు

గ్రేటర్ వరంగల్ నగర మేయర్ నన్నపునేని నరేందర్ ను సెప్టెంబర్ 29, 2016న సర్క్యూట్ అతిధి గృహంలో హైదరబాద్ మహా నగర పాలక సంస్థ(GHMC) కార్పొరేటర్లు పన్నాల దేవేందర్ రెడ్డి, గొల్లూరి అంజయ్యలు ప్రత్యేక జ్ఞాపిక, శాలువాతో సన్మానించారు.

హైదరబాద్ మహా నగర పాలక సంస్థ కి జరిగిన ఎన్నికల్లో 4వ డివిజన్ TRS పార్టీ అభ్యర్థిగా గొల్లూరి అంజయ్య, 5వ డివిజన్ TRS పార్టీ కార్పొరేటర్ అభ్యర్థి గా పన్నాల దేవేందర్ లు పోటీచేశారు. ఈ ఎన్నికల్లో 4, 5 డివిజన్లకు సంబందించి మేయర్ నన్నపూనేని నరేందర్ ప్రచార ఇంచర్జ్ గా బాధ్యతలు నిర్వర్తించి అంజయ్య, దేవేందర్ రెడ్డి లు గెలుపొందడంలో తన వంతు సహకారం అందించారు. ప్రతిగా 4వ డివిజన్ కార్పొరేటర్, స్టాండింగ్ కమిటీ సభ్యులు గొల్లూరి అంజయ్య, 5వ డివిజన్ కార్పొరేటర్ పన్నల దేవేందర్ రెడ్డి లు నగరంలోని సర్క్యూట్ అతిధి గృహంలో మేయర్ నన్నపూనేని నరేందర్ ను సన్మానించి కృతజ్ఞతలు తెలిపారు.

అనంతరం సర్క్యూట్ అతిధి గృహంలో హైదరబాద్ మహా నగర పాలక సంస్థ కార్పొరేటర్లతో మేయర్ రెండు గంటల పాటు భేటీ అయ్యారు. హైదరబాద్ మహా నగర పాలక సంస్థ అభివృద్ధికి తీసుకుంటున్న చర్యలను మేయర్ కార్పొరేటర్లను అడిగి తెలుసుకున్నారు. వరంగల్ మహా నగర పాలక సంస్థ అభివృద్ధికి తాము తీసుకుంటున్న చర్యలు, చేపట్టిన కార్యక్రమాలను కార్పొరేటర్లకు మేయర్ వివరించారు.

## పేదలకు పునరావాసం కల్పించాకే ఆక్రమణలను తొలగిస్తాం

- గూడులేని పేదలకు 2BHK కేటాయిస్తాం.
- పేదల పక్షపాత ప్రభుత్వం మాది
- పెద్దింటి భూ అక్రమార్కుల ఆక్రమణలను నేల మట్టం చేస్తాం
- ఆక్రమణల కూల్చివేత తార తాను భేధం పాటించం
- ప్రజా శ్రేయస్సును, భద్రతను దృష్టిలో పెట్టుకునే కూల్చివేతలు
- 99% ప్రజల ఆక్రమ కట్టడాల కూల్చివేతను స్వాగతిస్తున్నారు
- విశ్వనగరం ఏర్పాటుకు ప్రతి బంధకంగా ఉన్న సమస్యలను అధిగమిస్తాం
- పేదలకు నష్టం వాటిల్లితే బాధపడే తొలి వ్యక్తిని నేనే
- స్మార్ట్ సిటి, హృదయ్, అమృత్ జాబితాలో గ్రేటర్ కు చోటు దక్కడం కేసిఆర్ చలువే
- నీతి, నిజాయితీ తో కూడిన పాలన అందించి కేసిఆర్ తమ మీద ఉంచిన నమ్మకంను నిలబెడుతాం
- కేసిఆర్ ఆదేశాలే మాకు శిరోధార్యం
- బొందివాగు అక్రమ కట్టడాల కూల్చివేత సందర్భంగా మేయర్ నన్నపూనేని నరేందర్

వారం రోజుల క్రింద కురిసిన భారీ వర్షాలకు నగరంలో చాలా కాలనీలు నీట మునిగి పేద ప్రజలు తీవ్ర ఇక్కట్లు, ఆస్తి నష్టం ఎదుర్కున్న దృష్ట్యా రాష్ట్ర ప్రభుత్వం నాలా ఆక్రమణల తొలగింపు పై ప్రభుత్వం దృష్టిసారించిందని మేయర్ పేర్కొన్నారు. ఇకముందు నగరంకు ముంపు బాధలేకుండా చేపడుతున్న ఆక్రమణల తొలగింపులో మొదట పెద్దవారి అక్రమ నిర్మాణాలను నేలమట్టం చేస్తున్నామని మేయర్ తెలిపారు. పేదల ఇళ్ల నిర్మాణాలను ప్రభుత్వ నిభంధనల మేరకు కూల్చక తప్పని పరిస్థితి నెలకొంటే వారికి ప్రత్యామ్నాయ పునరావాసం కల్పిస్తామన్నారు. రెండు పడక గదుల ఇళ్లను కేటాయిస్తామని ప్రభుత్వపరంగా ఇతరత్ర సహాయం అందేలా చేస్తామని మేయర్ అన్నారు.

సెప్టెంబర్ 30, 2016న హంటర్ రోడ్డు మార్గంలో రైల్వే బ్రిడ్జ్ క్రింద నుంచి ప్రవహిస్తున్న బొందివాగు నాలాపై ఉన్న ఆక్రమణల కూల్చివేతను మేయర్ స్వయంగా దగ్గరుండి పరిశీలించారు.

ప్రస్తుతం మొదటి విడతలో కూల్చివేస్తున్న నిర్మాణాలకు ఇది వరకే నిర్వహించిన సర్వేలు ఆక్రమణలుగా గుర్తించి నోటీసులు జారీ చేశామన్నారు, స్పష్టంగా ఆక్రమణ నిర్మాణాలుగా గుర్తించిన వాటినే మొదటి విడతలో కూల్చి వేస్తున్నామన్నారు. అనంతరం అన్నీ లైనింగ్ ప్రభుత్వ శాఖలతో సర్వే నిర్వర్తించి మార్కింగ్ చేసి చేసి అక్రమకట్టడాలను కూల్చుతమన్నారు. నగరంలో ప్రధాన నాలాలైన బొంధివాగు, వడ్డేపల్లిలపై అక్రమనిర్మాణాలను కూల్చివేత ఆపరేషన్ నిర్వహిస్తున్నారు. వీటిపై ఉన్న అక్రమ నిర్మాణాల వల్లే నగరం 60% ముంపుకు గురైందన్నారు. వీటి పైన ఉన్న ఆక్రమణ నిర్మాణాలను కూల్చివేసిన తరువాత మిగతా నాళాలు, మురుగు కాలువలు, చెరువుల FTL లోపల, బఫర్ జోన్ పరిధిలో ఉన్న నిర్మాణాలను గుర్తించి తొలగిస్తామన్నారు.

ఆక్రమ నిర్మాణాలను పూర్తి స్థాయిలో తొలగించడం ద్వారా నగరంకు ముంపు సమస్య ఉండదన్నారు. వారం రోజుల క్రింద కురిసిన 22 సెంటి మీటర్ల వర్షం కంటే రెండింతలు అంటే 44 సెంటి మీటర్లు కురిసినా లోతట్టు ప్రాంతాలు జలమయం కావన్నారు. ఆస్తినష్టం సంబవించదన్నారు. ప్రజల మేరు కోరి చేపడుతున్న ఈ మహా కార్యంకు ప్రజలు తోడ్పాటును అందించాలన్నారు.

## పేదలకు నష్టం జరిగితే బాధపడే తొలి వ్యక్తిని నేనే.....

ఆక్రమణల తొలగింపువల్ల పేదలకు నష్టం కలుగుతుందంటే బాధపడే తొలి వ్యక్తి తానేనని మేయర్ స్పష్టం చేశారు. బొందివాగు ఆక్రమణల కూల్చివేత సందర్భంగా ఎన్‌టిఆర్ కాలనీ వాసులు తమ సమస్యలను మేయర్ కు మొరపెట్టుకున్నారు. ప్రస్తుతానికి క్లియర్ కట్ గా ఉన్న ఆక్రమణలనే కూల్చివేస్తున్నామన్నారు. పేద ప్రజలకు భవిష్యత్తులో వరదల వల్ల ఇబ్బందులు కలగకూడదన్న ఉద్దేశ్యంతోనే ప్రభుత్వం కఠినంగా వ్యవహరిస్తుందన్నారు. ఒక వేల తప్పని సరిగా కూల్చే పరిస్తితి నెలకొంటె సంబంధిత పేదలకు ప్రభుత్వ పరంగా సాయం అందేలా చేస్తామని మేయర్ అన్నారు. 2BHK కేటాయిస్తామన్నారు.

## శాసనసభ్యులు శ్రీ దాస్యం వినయ్ భాస్కర్‌పై ఆరోపణలు అసత్యం : మేయర్

శాసనసభ్యులు చందాలు ఇవ్వందునే తమ నిర్మాణాలను కూల్చి వేశారని చైతన్య విధ్యాసంస్థల చైర్మెన్ సి.పురుషోత్తమ్ రెడ్డి చేసిన ఆరోపణనలు పసలేనివాని మేయర్ కొట్టి పారేశారు. వడ్డేపల్లి నాళ్లపై చైతన్య విద్యాసంస్థలకు చెందిన సిబ్బంది భవనాలు వుండడం వల్లే కూల్చివేశామన్నారు. శ్రీ దాస్యం వినయ్ భాస్కర్ మూడు సార్లు శాసనసభ్యులుగా గెలుపొందారని తెలిపారు. గత నాలుగేళ్లుగా శాసనసభ్యులు చందలకోసం వేదిస్తుంటే ఆ విషయాన్ని పురుషోత్తమ్ రెడ్డి ఎందుకు బయట పెట్టలేదని ప్రశ్నించారు. నాళాలు,

చెరవులు భూకబ్జ చేసి నిర్మాణాలు చేపట్టినవారు ఎంత పెద్దవరైనా వదిలేది  లేదని మేయర్ స్పష్టం చేశారు